## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై కలెక్టర్ ఫోకస్..



16లో.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 10, నవంబర్ 2024 | 16 పేజీలు


# సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

2 లో..





- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి
- కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయం నుండి సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమగ్ర కుటుంబ సర్వే నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపముఖ్యమంత్రి, సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, అధికారులను, ఎన్యూమరేటర్లను అభినందించారు.




# రిజిస్ట్రేషన్ రద్దు సొమ్ము ఇప్పట్లో అందేనా?

- తిరిగి చెల్లించాల్సిన సొమ్ము కోట్లలో బకాయిలు
- రిజిస్ట్రేషన్ రద్దు అయితే సొమ్ము గోవిందా
- అన్నదాతలకు తప్పని తిప్పలు
- నాలుగేండ్లు గడుస్తున్నా అందని నయా పైసా

**జనగామ బ్యూరో, ప్రభాతవార్త :** భూముల రిజిస్ట్రేషన్, సంబంధిత ఇతర లావాదేవీల కోసం రెవెన్యూ (ధరణి) స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో ఫీజులు చెల్లించి వివిధ కారణాలతో ఆ ప్రక్రియ ఆగిపోతే వారు చెల్లించిన సొమ్ము తిరిగి రావడం లేదు. నాలుగేండ్లు గడిచిపోతున్నా అన్నదాతలదరికి చేరాల్సిన రద్దు అయిన రిజిస్ట్రేషన్‌ల సొమ్ము తిరిగి చేరకపోతుండడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాలల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఇదిలా ఉండగా ... భూసమస్యలకు చెక్‌పెడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 2, 2020న ధరణి రిజిస్ట్రేషన్‌లకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో రెవెన్యూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయో తప్ప తీరడం లేదు.కాగా వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలు ఇతర స్థిరాస్తులు రిజిస్ట్రేషన్ మొదలగు స్లాట్‌లను బుక్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చార్జీగా ఆస్తి మార్కెట్ విలువపై 7.5 శాతం ఓటేషన్ రుసుము కింద ఎకరాకు రూ.2500ల చొప్పున చెల్లిస్తేనే స్లాగ్ నమోదు అవుతున్నాయి.

2లో..



# ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

2 లో..

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :** చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టు పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఇద్దరు మావోలు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టిన నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం "నియాద్ నెలా నార్" పథకం ప్రభావంతో అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిభిరాలను ఏర్పాటు చేయడం మావోయిస్టులను కట్టడి చేస్తుంది.ఈ క్రమంలో మావోలు పోలీసులకు లొంగిపోతున్నారని పోలీసు ఉధికారులు తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన కలెక్టర్



16లో..

ప్రతీ ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలి
జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని ప్రతీ ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని, పూర్తిగా అవగాహన చేసుకొని ఫారం నింపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లాలోని లింగాలఘణపురం, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి సమగ్ర కుటుంబ సర్వే, ఓటరు నమోదు కార్యక్రమంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును సందర్శించి పరిశీలించారు.

# సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ ప్రక్రియకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. సర్వే ప్రక్రియపై యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని ఆయన అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, వెంటనే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిపిటిలు జెడ్పి డిప్యూటీ సిఇఓలు, అదనపు డిఆర్డీవోలు, డివిజనల్ పంచాయితీ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై కలెక్టర్ ఫోకస్..

**ఏ ఒక్క కుటుంబ వివరాలు తప్పిపోకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు..**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి**





ములుగు జిల్లా, ప్రభాత వార్త: శనివారం నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీ వార్డు నెంబర్ 1లో, ఎస్సీ కాలనీ, ఎక్సైజ్ కార్యాలయం వెనుక వీధిలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించారు.ఏ ఒక్క కుటుంబ వివరాలు తప్పిపోకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని,సర్వే కొరకు ఇండ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా.. అని ఎనుమరేటర్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈనెల 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని ఈరోజు (శనివారం)నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఈరోజు మొదటి రోజు కాబట్టి ఎన్యూమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందు పరచాలని అన్నారు. దాదాపు 57 కు పైగా అంశాల వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎనుమరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకు కు ఒక ప్రత్యేక ఎన్యూమరేటర్లు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగుపడుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎనుమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ వెంట ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థలలో కాంగ్రెస్‌పార్టీ స్వీప్ చేస్తుంది..

## సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు లింగబత్తుల శ్రీనివాస్



రాయపర్తి, నవంబరు 9 ప్రభాతవార్త : స్థానిక సంస్థలలో ఉన్న వార్డు మెంబర్లు అయినా ఎంపీటీసీలైనా మొత్తం కాంగ్రెస్‌పార్టీ స్వీప్ చేస్తుందని రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగబత్తుల శ్రీనివాస్ అలియాస్ డీజే శ్రీను అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊకల్ గ్రామంలో ఈసారి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించుకుంటామని, అలాగే స్థానిక సంస్థలలో ఉన్న వార్డు మెంబర్లు అయినా ఎంపీటీసీలైనా మొత్తం కాంగ్రెస్‌పార్టీ స్వీప్ చేస్తుందన్నారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరిపాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉన్నారని, ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో రైతులకు వర్షాకాలం సీజన్లలో మత్తళ్లు, తూములు చిన్నచిన్న కాలువల ద్వారా రైతులకు నీరు అందేవిధంగా కృషిచేశారన్నారు. కాంగ్రెస్‌పార్టీ గెలిచి 11నెలల కాలంలోనే రైతులకురుణమాఫీ రెండులక్షలు చేసిందని, మొత్తం 18వేల కోట్లు రుణమాఫీ చేసిందని, ఇంకా కొద్దిగా మిగిలి ఉందని, అదికూడా చేస్తామని సీఎం హామీ ఇచ్చారని, పదేళ్ల నుంచి చేసిన బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎలాంటి రుణమాఫీ చేయలేదని, అది బడా బాబులకు వందల ఎకరాలు ఉన్న వారికి రైతుబంధుతో దోచిపెట్టిన సర్కార్ బీఆర్ఎస్‌ప్రభుత్వం అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే రాష్ట్రంలో చాలామంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని, దొంగలే దొంగ అన్నట్లుగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మీద ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఝాన్సీరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో బలంగా ఉందని తెలియచేశారు. స్థానికసంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో అలాగే ఊకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మట్టికొట్టుకపోతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ పేదల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని బీసీ ఎస్సీ,ఎస్టీ అణగారిన వర్గాలను అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్‌పార్టీ రాహుల్‌గాంధీ లక్ష్యం అని తెలియచేశారు.

# రిజిస్ట్రేషన్ రద్దు సొమ్ము ఇప్పట్లో అందేనా ?

మొదటిపేజీ తరువాయి

ఆ తరువాత ఏ కారణం చేతనైనా లావాదేవీలను అధికారులు తిరస్కరణకు గురైతే సదరు రైతులు రిజిస్ట్రేషన్ల నిమిత్తం చెల్లించిన సొమ్మును తిరిగి సదరు బాధిత రైతుల దరికి చేరడం లేదు. దీనికి తోడు ఏదైనా వివాదాల వల్ల కక్షిదారులే బుక్ చేసుకున్న స్లాట్‌ను రద్దు చేసుకుంటే వారు చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజు సొమ్ము తిరిగి వెనక్కి రావడం లేదు. నాలుగేండ్లు గడిచిపోతున్నా ధరణి రిజిస్ట్రేషన్ ద్వారా పట్టాలు మార్పిడి కోసం చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజు స్లాట్‌లను రద్దు చేసుకున్నా తిరిగి రాకపోతుండడంతో అనేకమంది ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో లిఖితపూర్వకంగా తమ గోడు వెళ్ళబోసుకున్నా కనికరించే నాధుడే కరువయ్యారంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేలాదిమందికి రిజిస్ట్రేషన్ల రద్దు చేస్తున్న సొమ్ము అందని ద్రాక్షలానే మారింది. భూముల క్రయవిక్రయాలకు పారదర్శకంగా ఉండాలని, త్వరిత గతిన రిజిస్ట్రేషన్ పూర్తి కావాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో ప్రారంభించి నాలుగేండ్లు గడిచిపోతున్నా స్లాట్ నమోదుకు స్టాంప్ డ్యూటీ ఫీజు, బదిలీ సుంకం పేరిట చాలా రుసుము ఆన్‌లైన్‌లో చెల్లిస్తున్నారు. ఎకరం భూమి రిజిస్ట్రేషన్‌కు సేల్‌డీడ్‌కు 4 శాతం, గిఫ్ట్‌డీడ్ 3శాతం రుసుము చెల్లిస్తున్నారు. వారసత్వ భూముల విషయంలో సమస్యలు తలెత్తడం, మిస్సింగ్ సర్వే నెంబర్‌లు ఉండడం, ఆన్‌లైన్‌లో ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం చేసుకున్నా సర్వే నెంబర్‌ను ఆన్‌లైన్‌లో కనిపించకపోతుండడంతో భూబదలాయింపులపై అభ్యంతరాలు వ్యక్తం అవ్వడం, వ్యక్తిగత ఇతర కారణాలతో చివరి క్షణంలో ఉన్నరిజిస్ట్రేషన్‌లు ఆగిపోతున్నాయి. రద్దు అయిన రిజిస్ట్రేషన్‌లకు స్టాంప్‌డ్యూటీ కింద చెల్లించిన వేలాది రూపాయలు నాలుగేండ్లు గడిచిపోతున్నా తిరిగి రైతుల దరికి చేరకపోతుండడంతో పడరాని పాట్లు పడుతున్నారు.

ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుని అనివార్య కారణాల వల్ల స్లాట్‌లను రద్దు చేసుకుంటే సదరు సొమ్ము గోవిందేనా అనే భావన అన్నదాతల్లో వ్యక్తం అవుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 5వేల పైచిలుకు రద్దు అయిన స్లాట్‌లు ఉన్నట్లు సమాచారం. ఇందుకు గాను రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసుకున్న రైతులకు తిరిగి చేరాల్సిన రద్దు సొమ్ము అందేదెన్నడు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్ రద్దు సొమ్మును తక్షణమే బాధితుల రైతు కుటుంబాలకు తిరిగి చెల్లింపులు జరిగేలా ప్రత్యామ్నాయ మార్గదర్శకాలు జారీ చేసి ఏ మేరకు అండగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.

# ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి

ఇద్దరు లొంగిపోవడాని ఆర్ ఎఫ్ టీ కొంటా మరియు 50 219 కార్ప్స్ సిఆర్‌పిఎఫ్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు.లొంగిపోయిన వారిలో వంజం రమ (మిలీషియా సభ్యుడు) దిర్దో పొజ్జా తండ్రి దేవా (మిలీషియా సభ్యుడు) లొంగిపోయిన మావోయిస్టు వివరాలను సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండర్ రెహాన్ అలీ ఖాన్, 219 కార్ప్స్ సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్ కుమార్ 50 కార్ప్స్ సిఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ అవిలాష్ టాండన్ తెలిపారు.

# ఈనెల 11న కేయూలో నేషనల్ ఎడ్యుకేషన్ డే

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 9 ప్రభాతవార్త : ఈనెల 11వ తేదీ ఉదయం 10గంటలకు విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలోని మౌలానా ఆజాద్‌సెంటర్ ఫర్ మైనార్టీస్ ఎంపవర్‌మెంట్‌సెల్ కార్యాలయంలో భారత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి సందర్భంగా నేషనల్ ఎడ్యుకేషన్ డే నిర్వహిస్తున్నట్లు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి వ్యవహరిస్తారని, విశ్వవిద్యాలయ మౌలానా ఆజాద్ సెంటర్ ఫర్ మైనార్టీస్ ఎంపవర్‌మెంట్‌సెల్ సంచాలకులు డా.కనీజ్‌ఫాతిమా ఒకప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలోబోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని ఆమెకోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూర్బా విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణి




పర్వతగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త పర్వతగిరి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థినులకు లయన్స్‌క్లబ్ హన్మకొండ ట్రైసిటీ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్, టీపీ ఆపరేటర్, థర్మల్ స్క్రీనర్, వేయింట్, మిషన్ ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రైసిటీ క్లబ్ జిల్లా పీఆర్‌ఓ కటంగోరు రాంగోపాల్‌రెడ్డి, జోనల్ చైర్మన్ గుండా వాసుదేవ్, పెద్రోజు సురేష్‌బాబు, ట్రైసిటీ క్లబ్ ప్రెసిడెంట్ రోళ్లకల్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎలాంటి సమస్య అయినా మనసులో దాచుకోకుండా తమ టీచర్లతో పంచుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా, సల్మా, సీఆర్టీలు ఎంఆర్‌సి స్టాఫ్ గారే జయరాజ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేపై పోలీసుల దుశ్చర్య అమానుషం

*చెన్నారావుపేట,నవంబర్ 9, ప్రభాతవార్త*

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసుల దుశ్చర్య అమానుషమని రెండవ విడత దళిత బంధు సాధనసమితి నర్సంపేట డివిజన్ నాయకులు సాదు నర్సింగరావు, నర్మెట సాంబయ్యలు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండవ విడత దళితబంధు లబ్ధిదారుల తరుపున పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే అరెస్టును ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం పోరాడే నాయకుల పట్ల ఇలా దుర్మార్గంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వం దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే దళితబంధు నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు

*నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రతి పోలింగ్ బూత్‌లలో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతీ యువకులు ఓటు నమోదు చేయుటకు క్యాంపస్ అంబాసిడర్లను ఏర్పాటు చేసి అధిక శాతం ఓటరు నమోదు చేసుకొనుటకు ఫారం 6 అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ ద్వారా నమో చేసుకోవడానికి ఓటర్స్. ఈసీఐ.గావ్.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని జిల్లా స్వీట్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

*ఖానాపురం, నవంబర్ 9, ప్రభాతవార్త*



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరు భాగస్వాములై అధికారులు సహకరించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను శనివారం ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఓపికతో ఉండి ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాదానాలు సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమాని వద్ద నుంచి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎంఆర్వో కిరణ్, ఎంపిడివో భారతి, ఎన్యూమనేటర్ దివ్య, రామ్మోణ్, పంచాయతీ కార్యదర్శి సుప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే తీరును పరిశీలించిన అధికారులు

*చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*



ఇంటింటి సర్వే తీరును మండల స్థాయి అధికారులు శనివారం పరిశీలించారు. ఈ నెల ఆరు నుండి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సంబంధిత సిబ్బంది ఇంటింటికి వెళ్లి డోర్లపై స్టిక్కర్లు వేస్తున్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణిలు పలు ఇండ్లకు వేసి సర్వే విధానాన్ని తెలుసుకున్నారు. సర్వేలో పాల్గొన్న ఎన్యూమనేటర్లతో మాట్లాడి పలు సలహాలు, సూచనలు అందించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజలు సైతం సర్వేకు సహకరించాలన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మైసంపల్లి గ్రామానికి చెందిన చెందిన మోహన్‌కి సీఎం రిలీఫ్‌ఫండ్ రూపాయలు 48000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు ఎంతో మేలు చేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, బండి రాజమల్లు, కొత్తపల్లి తిరుపతి, బండారి ప్రకాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు

*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*



రైతులు ఆయిల్ ఫామ్‌సాగుతో అధిక దిగుబడులు వస్తాయని ఉద్యానవన శాఖాధికారి సంగీత లక్ష్మి అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో బుస్సారి బాబురావు ఆయిల్ ఫామ్ క్షేత్రంలో జిల్లా జనసేనా ఆధ్వర్యంలో రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా ఆయిల్‌ఫామ్‌సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేష్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయన్నారు. నూతనంగా వేసే రైతులు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాంచరణ్, ఆయిల్ ఇంద్రస్టీ జనరల్ మేనేజర్ సతీష్, నారాయన్, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్‌కుమార్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సంగీతలక్ష్మి, ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని తిమ్మంపేట, మమ్మదాపురం, మల్లంపల్లి, శివాజీనగర్ గ్రామాల్లో శినవారం సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సర్వే వివరాలను సేకరించాలన్నారు. పూర్తి స్థాయిలో వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి రజిని తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎన్‌వోసీలపై నిఘా వర్గాల దృష్టి

**-వార్త కథనానికి స్పందన**

*చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*

నకిలీ ఎన్‌వోసీ(నోడ్యూ సర్టిఫికెట్)ల తతంగంపై పోలీసు నిఘా వర్గాలు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రుణాల మంజూరిలో ఎన్‌వోసీల కలకలం అంటూ వార్త దినపత్రికలో శనివారం ప్రత్యేక కథనం వచ్చిన విషయం విధీతమే. దీనిపై సంబంధిత పోలీసు, నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో యంత్రాంగం వెళ్లి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు ఎన్‌వోసీలు ఎలా తయారు చేస్తున్నారు దీంట్లో సూత్రదారులు,పాత్రదారులు ఎవరు ఉంటారనే కోనంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో ఎన్‌వోసి కోసం ఎంత మేరకు డబ్బులు వసూలు చేస్తున్నారని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా ఈ నకిలీ ఎన్‌వోసీల వ్యవహారం మండలంలో చర్చనీయాంశంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*



రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం, మల్లంపల్లి, వెంకటాపురం గ్రామాల్లో శనివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద సరుకులను తీసుకెళ్లి విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన సరుకులకు మద్దతు ధర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెంచాల సతీష్, తలారి గణేష్, నాంపెల్లి సుధాకర్, జరుపుల శ్రీనివాస్, వెండి రోజనీల, మాజీ సర్పంచ్‌లు ఇట్టబోయిన స్వామి, రాజేశ్వర్‌రావు, రమేష్, నీలం పైడయ్య, సీఈవో ముద్రబోయిన రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుల పరామర్శ

*దుగ్గొండి, నవంబర్ 9, ప్రభాతవార్త*



మండలంలోని రేబల్లె గ్రామానికి చెందిన కౌడగాని కార్తిక్‌కు రెండు సంవత్సరాల క్రితం తల్లి ప్రస్తుతం తండ్రి మృతి చెందడంతో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పరామర్శించి మృతిపట్ల ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా తల్లి తండ్రి చనిపోయి నా అనే తోడు ఎవరు లేక ఒంటిరిగా మిగిలిన కార్తిక్‌కు నేను ఉన్నాను అంటూ భరోసాను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మాజీ సర్పంచ్ మెర్గు రాంబాబు, మాజీ ఎంపిటిసి మోహన్‌రావు, వెంకటాపురం పార్టీ అధ్యక్షులు కందిపల్లి శంకర్, రేపల్లె గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగరావు, మూర్తాల్ నిఖిల్‌ప్రసాద్, చంటి, రేబల్లె యూత్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్రసర్వేకు సహకరించి విజయవంతం చేయాలి

*గార్ల, నవంబర్9 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు సంబందిత ఎన్యూ మరేటర్,లు నిర్వహించనున్న కుటుంబ సమగ్రసర్వేకు ప్రతిఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని జిల్లాపంచాయితీ అధికారి హరిప్రసాద్, తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్రసర్వేకు సంబందించిన సామగ్రిని శనివారం ఎన్యూమరేటర్‌లకు అందించి సర్వేను ప్రారంభించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలు, సలహాలు చేశారు. ఈనెల చివరి వరకు జరిగే కుటుంబ సమగ్ర సర్వేలో నిర్ణయించిన కుటుంబాలలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధనలు అనుసరించి సర్వేను పటిష్టంగా నిర్వహించాలని వారు సూచించారు. ఎన్యూమనేటర్‌లు సర్వేకు వచ్చే సమయంలో అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం అందించిన అంశాలకు సరియైన సమాదానాలు ఎన్యూమనేటర్,లకు అందించి రికార్డులో పొందుపరిచేందుకు సహకరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సుధాకర్, మేజర్ పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ, శారధ, ఏఎస్ఓ సౌందర్య, ఎన్యూమనేటర్‌లు, తదితరులున్నారు.

# చివర గింజ వరకు కొంటాం...!

**మద్దతు ధర ఇస్తాం...**

**రైతులు అధైర్య పడొద్దు డిసెంబర్ పూర్తి లోగా పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ**

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**



**కూసుమంచి, నవంబర్ 9 (ప్రభాతవార్త) :** రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో అందరికీ తెలుసన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్ద విడివిడిగా అందించాలి**

**ప్రణాళిక ప్రకారం పనిచేస్తే మెరుగైన పారిశుధ్య నిర్వహణ**

**ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేలా పటిష్ట చర్యలు**

**ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోతే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలి**

**పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 9 ప్రభాత వార్త** ఇంటికి చెత్త బండి సక్రమంగా వస్తుందా, చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, ఇంటి నుంచి తడి, పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతంలో తిరిగి స్థానికులను అడిగారు. శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని జూబ్లీపుర, సారధినగర్ ప్రాంతాలలో చెత్త సేకరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారి పనులలో నిమగ్నమైన మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ ముచ్చటించారు. పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరవుతున్నారా, ఎంతమంది సిబ్బంది గైర్హాజరయ్యారు వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. మురికి కాల్వలు శుభ్రం చేస్తున్నారా, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందిస్తామని, పారిశుధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికుల నుంచి, పై స్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తేనే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని అన్నారు. నగర కార్పొరేషన్ లో కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని, పారిశుధ్య సిబ్బంది హాజరు పక్కగా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కూడలిలో కొన్ని ప్రదేశాలలో ప్రజలు చెత్త బయట వేస్తున్నారని, అలాంటి ప్రదేశంలో చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం, చెత్త వేయడం వల్ల దోమలు, కోతులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ ఖాళీ ప్లాట్ లను యజమానులు శుభ్రం చేయకుంటే వెంటనే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన చేపడుతున్నట్లు, మా దగ్గర అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, పిల్లలకు అవసరమైన వసతులు సమకూర్చామని తెలిపారు. ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు కల్పిస్తున్నామని, మందులు ఉచితంగా అందిస్తున్నామని, మందుల లభ్యత స్టాక్ వివరాలు బోర్డులో తెలిసే విధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్య, వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటుకు ధీటుగా మెరుగైన సేవలు ప్రభుత్వ రంగంలో లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

**చర్ల : ప్రభాతవార్త :** చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టు పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఇద్దరు మావోలు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టిన నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం "నియాద్ నెలా నార్" పథకం ప్రభావంతో అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిబిరాలను ఏర్పాటు చేయడం మావోయిస్టులను కట్టడి చేస్తుంది. ఈ క్రమంలో మావోలు పోలీసులకు లొంగిపోతున్నారని పోలీసు ఉధికారులు తెలిపారు. ఇద్దరు లొంగిపోవడాని ఆర్ ఎఫ్ టీ కొంటా మరియు 50 219 కార్ప్సు సిఆర్పీఎఫ్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. లొంగిపోయిన వారిలో వంజం రమ (మిలీషియా సభ్యుడు) దిర్దో పొజ్జా తండ్రి దేవా (మిలీషియా సభ్యుడు) లొంగిపోయిన మావోయిస్టు వివరాలను సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ రెహాన్ అలీ ఖాన్, 219 కార్ప్సు సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్ కుమార్ 50 కార్ప్స్ సిఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ అవిలాష్ టాండన్ తెలిపారు.

అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవండి

## మెరుగైన పునరావాసం కల్పిస్తాం

**నిషేధిత మావోయిస్టులకు సహరిస్తే చర్యలు తప్పవు**

**ఆరుగురు మావోయిస్టు సానుభూతిపరుల అరెస్టు**

**వివరాలు వెల్లడించి నభద్రాచలం ఇంచార్జి డిఎస్పీ రవీందర్ రెడ్డి**

**చర్ల : ప్రభాతవార్త :**




మావోయిస్టు దళంలో పనిచేస్తున్న వారు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే ప్రభుత్వం తరుపున పోలీస్ శాఖ ద్వారా పునరవాసం కల్పిస్తామని భద్రాచలం ఇంచార్జి డిఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం చర్ల పోలీస్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు సిఆర్పీఎఫ్ 141 బెటాలియన్ ఆద్వర్యంలో ఏరియా డామినేషన్ లో భాగంగా తాలిపేరు సమీపంలోని టేకు ప్లాంటేషన్ అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా అనుమానంగా ఆ ప్రాంతంలో సంచరిస్తున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా ఒక వ్యక్తి దగ్గర ప్లాస్టిక్ సంచి ఉండడాన్ని గమనించి దాన్ని తీసుకొని పరిశీలించగా అందులో ఎలక్ట్రిక్ వైర్ ప్రెషర్ కుక్కర్ ఉంది విచారించగా వీరు మావోయిస్టు సానుభూతి పరులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో చర్ల మండలం చెన్నాపురం గ్రామానికి చెందిన మడకం దేవా సోడి ఉంగ సోడి కోస కలుమ అడుమ కడకం ఇడుమ కొవ్వాసి భీమయ్యలు వీరు కూబింగ్ వచ్చే పోలీసు బలగాలను టార్గెట్ చేస్తూ మటుబెట్టాలని సమాజంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించాలని నిషేదిత మావోయిస్టు పార్టీ అదేశానుశారం పనిచేస్తున్నట్లు విచారణలో తేలిందని గత నెల17న గోరుకొండ వద్ద పోలీసులను హతమర్చాలని ప్రెషర్ బాంబ్ కుక్కర్‌ను పేల్చారని డిఎస్పీ తెలిపారు. నిషేధిత మావోయిస్టులు చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడిన వారికి సహరించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసే వారికి మెరుగైన పునరవాసం కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సి.ఐ రాజువర్మ ఎస్.ఐ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన యువత ఓటు కోసం నమోదు చేసుకోవాలి.

### తహసిల్దార్ కే సత్యనారాయణ.

*శాయంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త*

:18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ కె. సత్యనారాయణ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు, ఓటు సవరణ స్పెషల్ క్యాంప్ అండ్ డే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే కొత్త ఓటర్ నమోదు ఓటర్ సవరణ(స్పెషల్ క్యాంప్ అండ్ డే) లో భాగంగా మండలం కేంద్రంలోని 42వ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కే.సత్యనారాయణ మాట్లాడుతూ బిఎల్వో లు, సూపర్ వైజర్స్ అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఫాం 6,7,8 అనగా కొత్తగా 18 ఏళ్లు నిండిన వారికి, పేరులో మార్పు, తొలగింపులకై ఫారం 6, 7,8, పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. స్పెషల్ క్యాంపు డే సందర్భంగా బిఎల్ఓలు సెలవు దినాలలో కూడా అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం 15 ను పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి



బిఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు,ఆర్ ఐ రమేష్ , సీనియర్ అసిస్టెంట్ అప్పారావు,జూనియర్ అసిస్టెంట్ శైలజ ,బిఎల్వోలు వంగేటి సత్యం, సదయ్య, రత్నమాల, శ్వేత, రాజు ,తులసి,మోహన్ పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల సేవాభావం అమోఘం

### చదువుకున్న పాఠశాలకు చేయూత,

### నూతన తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే.

*హసన్ పర్తి, నవంబర్ 9, ప్రభాతవార్త.*

విద్యార్థి దశలో విద్యాబుద్ధులను నేర్చుకొని, తమ జీవితాలను సన్మార్గంలో ప్రయాణించుటకు, పునాదిరాళ్లు వేసిన పాఠశాలలను గుర్తించుకొని, వాటి అభివృద్ధికి చేయూతనిస్తూ, గొప్ప సేవా భావాన్ని ప్రదర్శించిన హసన్ పర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఔదార్యం ఎంతో అమోఘమని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు కొనియాడారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న జావా అసోసియేషన్ ద్వారా పాఠశాలలో తమ సొంత నిధులతో నూతన గదులను నిర్మించడం జరిగినది. ఈ గదులను శనివారం స్థానిక ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థితికి చేరిన ఐపీఎస్ చెన్నూరి రూపేష్ చొరవతో జావా ఏర్పడి పాఠశాల



అభివృద్ధికి తోడ్పడడం గొప్ప విషయమని ఆయన తెలిపాడు. ప్రభుత్వ పక్షాన మేము సైతం పాఠశాలకు కావలసిన వసతులను సమకూర్చుటకు తన వంతు సహాయం అందజేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో జావా కమిటీ సభ్యులు సాంబయ్య, కోటేశ్వర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామ్ నరసింహ చారి, శీలం రాజేశ్వరి, 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, వెంకటస్వామి, పోతరాజు ప్రభాకర్, పెద్దమ్మ నరసింహా రాములు, జన్ను రవీందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన చేతకాక... పాపపు మాటలు మాట్లాడుతున్నారు

### మాజీ చీఫ్ విప్ , బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*నవంబర్ 9, ప్రభాతవార్త బాలసముద్రం :*

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై కాంగ్రెస్ నాయకుల దిగజారుడు మాటలకు నిరసన బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిరసన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రంకాళోజీ సెంటర్ వద్ద దాస్యం వినయ్ భాస్కర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారుఅనంతరం మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్ గారితో కలిసి మీడియాతో మాట్లాడారు....గ్యారంటీలు ఇవ్వలేక... డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంద్రుతెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ బీఆర్ఎస్ తెస్తే... బ్యాడ్ ఇమేజ్‌ను కాంగ్రెస్ తీసుకొస్తుందికాంగ్రెస్ అన్యాయాలను, హామీలను అడుగుతుంటే... అక్కసుతో కేసుల పాలు చేయాలని చూస్తున్నారుకేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన మహనీయుడు... ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆకాశం పై ఉమ్ము వేయడమేచేతనైతే ప్రజలకు మంచి చేయాలే తప్ప ... మహనీయుడు, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఉంచి న నాయకుడి చావు కోరుకోకూడదుమూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదుపేదల ఇండ్ల కూల్చివేతలకు మాత్రమే వ్యతిరేకంమూసీ మురికి అంతా కాంగ్రెస్ నాయకుల నోట్లోనే ఉందిరాష్ట్రం సాధించిన నేతపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న



తీరును ప్రజాస్వామ్యవాదులు తప్పుపడుతున్నారు ప్రజలు అడ్డుకుంటే వారిపై బుల్డోజర్లు ఎక్కిస్తారానల్గొండ ఫ్లోరైడ్ బాధితుల బాధలను తీర్చింది కేసీఆర్కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలు, కుర్చీలకై ఆరాటాలు, కూల్చివేతలు అన్న తీరుగా తయారైందిప్రజల పక్షాన పోరాటం చేస్తుంటే... ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారుకుటుంబాలను, కుటుంబసభ్యులను వేధిస్తున్నారురైతులకు రైతుబంధు లేదు... ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు75 ఏండ్లలో దాదాపు 50 ఏండ్లు పాలించింది కాంగ్రెసే కదా.. మరి మూసి కలుషితం కావడానికి కారణం కాంగ్రెస్ కాదామురిగు నీటిని శుద్ధి చేయడంతో పాటు కాంగ్రెస్ నాయకుల నోళ్లలో ఉన్న మురికిని శుద్ధి చేయాలి

## ఆర్టీసీ బస్సుకు తాకి యువకుడి మృతి.

*నవంబర్ 9, ప్రభాతవార్త బాలసముద్రం*

.శనివారం ఉదయం ఏపీ 36 జెడ్ 0132 అని నెంబర్ గల ఆర్టీసీ బస్సు హనుమకొండ బస్టాండ్ సుమారు 9 గంటల 40 నిమిషాలకు పిసర వెళుతుండగా బస్టాండ్ సమీపంలోని ప్రెస్ క్లబ్ వద్ద జొమాటోలో పనిచేస్తున్న బడుగు చందు ప్రసాద్ తండ్రి వీరస్వామి వయస్సు 28 సంవత్సరాలు ఉర్సు కరీమాబాద్ కు చెందిన వ్యక్తి గిళ్03వి 4629 అను టూవీలర్ పై బస్సు వెనుక భాగంలో గుద్దుకొని కింద పడటం జరిగింది తలకు బలమైన గాయాలు తగిలినాయి. వెంటనే ఆర్టీసీ డ్రైవర్ జీఎస్ పాణి, కండక్టర్ తోపాటు ఆర్టీసీ సిబ్బంది ఫస్ట్ ఎయిడ్ చేయించి 108 కి ఫోన్ చేయడం జరిగింది. సుమారు అరగంటసేపు 108 రాకపోవడంతో ఆ వ్యక్తి చనిపోవడం జరిగింది. వెంటనే పోలీసు వారు శవాన్ని ఎంజీఎం కి తరలించి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. విషయం తెలుసుకున్న జుమాటో ఉద్యోగులు చందు ప్రసాద్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ యాక్సి



డెంట్ జరిగిన ప్రదేశంలో సుమారు గంటపాటు ధర్నా నిర్వహించడం జరిగింది




## చిట్టిరెడ్డి రజనీకర్ రెడ్డి తో ప్రాణహాని ఉంది.

*శాయంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :*

చిట్టి రెడ్డి రజనీకర్ రెడ్డి తో మాకు ప్రాణ హాని ఉందని పోలీసులు రక్షణ కల్పించాలని చల్లా రమాదేవి రాజిరెడ్డి లు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో చోటు చేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గత 34 ఏళ్ల క్రితం పత్తిపాక గ్రామానికి చెందిన జక్కిరెడ్డి దగ్గర 1996 సంవత్సరంలో సర్వేనెంబర్ 532/బి లో 30 గుంటల భూమిని కొనుగోలు చేశామని,నాటి నుండి నేటి వరకు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. అయితే గత వారం రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి రజినీకర్ రెడ్డి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి మా భూమిలో అక్రమంగా చొరబడి ఫెన్సింగ్ వేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేంటని అడిగితే ఈ భూమి నాదని నీకు దిక్కున్న చోట చెప్పుకొమ్మని భూమిలో అడుగు పెడితే చంపేస్తానని బెదిరించినట్లు వాపోయారు.గతంలో పలుమార్లు అకారణంగా గొడవకు దిగితే తహసిల్దార్, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లామన్నారు.ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.భూమికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, పట్టా పాస్ బుక్ ఉన్నా కూడా రజినీకర్ రెడ్డి ఇది నా భూమి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని అన్నారు. 40 సంవత్సరాల క్రితం రజినీకర్ రెడ్డి తండ్రి నుండి జక్కిరెడ్డి భూమి కొనుగోలు చేస్తే జక్కిరెడ్డి నుండి మేము భూమి కొనుగోలు చేశామన్నారు.కానీ రజినీకర్ రెడ్డి దురుద్దేశంతోనే మా భూమిలో ఫెన్సింగ్ వేసి ఇటువైపు వస్తే చంపేస్తానని బెదిరించినట్లు తెలిపారు. అక్రమంగా మా భూమిలో ఫెన్సింగ్ వేసి పత్తి చేను ను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నష్టపరిహారం తో పాటు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి.

### స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర.

*శాయంపేట,నవంబర్9, ప్రభాతవార్త :*



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ప్రభుత్వ సూచనల ప్రకారం సేకరించాలని స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర అన్నారు. మండలంలోని పత్తిపాక,పెద్దకోడపాక, జోగంపల్లి నర్సింహులపల్లి, గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి కుటుంబ వివరాలను సేకరించినట్లు ఎంపీడీవో వెల్లడించారు. సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, లేనియెడల విధులలో ఎలాంటి అలసత్వం వహించిన అన్యుమనేటర్స్ తగిన శిక్షకు అర్హులు అవుతారని ఆయన అన్నారు. గత మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు. సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజారాం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు ఎమ్మెల్యే మాటలు వెనక్కు తీసుకోవాలి

**మాల కులం వేరు, నేతకాని కులం వేరు కాదు**

**నేతకాని కులానికి ఏ కేటగిరి కేటాయించాలి**

**నేతకాని కులస్తులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి**

**టి.ఎన్.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు కావేరీ చిన్ని కృష్ణ**

**టి.ఎన్.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోగు మల్లయ్య**

*ములుగు, నవంబర్ 9, ప్రభాతవార్త :*

చెన్నూరు ఎమ్మెల్యే కాక వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిఎన్ఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య, రాష్ట్ర నాయకులు కావేరి చిన్ని కృష్ణ లు అన్నారు. ములుగు జిల్లాలోని బుర్గుపేట గ్రామంలో తెలంగాణ నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నేతకాని కుల గ్రామసభ జాడి రాజు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గోగు మల్లయ్య, కావేరి చిన్ని కృష్ణ లు మాట్లాడుతూ



స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు కావస్తున్న ఎన్నో రాజకీయ పార్టీలు మారిన చట్టాలు మారిన నేతకానీల బ్రతుకులు ఏ మాత్రం మారలేదని అన్నారు. నేతకాని కులస్తులు పూర్వం బట్టలు నేసేవారని అలాటే కాలక్రమేనా దేశంలో మిషనరీ విధానం రావడంతో నేతకానీలు నేసిన వస్త్రములు బట్టలు అమ్ముడ పోక కూలీ నాలీ చేసి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. నేతకానీ కులం వారు అదిలాబాద్ నుండి ఇటు భద్రాచలం వరకు ఇరువైపులా గోదావరిని అనుకొని పోడు భూములు కట్టుకొని అలాగే ఎక్కువ శాతం అటవీ ఉత్పత్తులపై చీపురు కోపిరి, ఇప్ప పరిక ఇంకా అనేకమైన అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ ఇటు రాజకీయంగా అటు ఉపాధి లేక ఉన్నత విద్యకు దూరంగా ప్రభుత్వ ఫలాలు పొందక ప్రభుత్వాలు నేతకాని కులాన్ని ఏ మాత్రం పట్టించుకోక రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలతో జీవనం కొనసాగుతున్నామని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీల వర్గీకరణ ఆయా రాష్ట్రాలు మెజార్టీ ప్రజలతో ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు వెల్లడంతో ఆయా రాష్ట్రాలు వర్గీకరణ కోసం ప్రయత్నాలు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న క్రమంలో తెలంగాణ నేతకాని కులాన్ని ఏబిసిడి ల భాగంగా నేతకానీలు అట్టడుగు వర్గంలో ఆర్థికంగా వెనుకబడి తినబోతే తిండిలేక జీవనం సాగిస్తున్నారని వారు ఆవేదన చెందారు. వర్గీకరణలో ఏ కేటగిరిని కేటాయించాలని, అలాగే ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు చేసుకున్న భూములకు ఏజెన్సీ ప్రాంతాలలో జీవిస్తున్న నేతకానీలకు పట్టాల పంపిణీ ఉద్యోగ ఉపాధి కల్పించాలని వారు తెలిపారు. నేతకాని కులంపైన చెన్నూరు ఎమ్మెల్యే కాక వివేక్ వెంకటస్వామి మాటలు, నేతకాని కులం వారు ఒకటే నని అనడం సరికాదని, నేతకాని కులం ఏ కులానికి ఉపకులం కాదని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాంస్కృతిక శాఖ ములుగు జిల్లా అధ్యక్షుడు జాడి మూగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సంపత్, సీనియర్ నాయకులు దుర్గం రాజు, బీగొండ నరసింహారావు, జిల్లా నాయకులు మాపూరి వెంకన్న, కులపెద్ద జాడీ బానయ్య, మండల నాయకులు జాడీ నరేష్, సమ్మయ్య, అంతర్గాం సారయ్య, అంతర్గాం రామకృష్ణ, కొండగొర్ల వెంకటయ్య, కొండగొర్ల శ్రీను, జాడీ రాజన్న, జనగాం లక్ష్మీ, జనగాం సమ్మక్క, భాగ్యమ్మ, సెగ్గం సమ్మక్క, పంకిడి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**ఎంపీ ఓ శరత్ బాబు**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ ఓ శరత్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గోవిందరావుపేట పంచాయితీ కార్యదర్శి దేగల శంకర్ తో కలిసి పలు గృహాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సర్వే నిర్వహిస్తున్న తీరును వారు పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వే సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలు సేకరించాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) జరుగుతున్నందున ప్రజలు తమ తమ ఇండ్లలో అందుబాటులో ఉండి ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ లకు సహకరించాలని కోరారు. సర్వే నిర్వహించిన ఎన్యూమరేటర్లు ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాలని ప్రతిరోజు 20 కుటుంబాలు సర్వే చేయాలని చేసే పనిలో ఆలస్యం వహించరాదని తెలిపారు. కోర్ర రఘురాం, కంటెం రవి , అశోక్, రాజారాం, రమేష్, దీప్తి, తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా గోపాష్టమి వేడుకలు

*మల్లూర్ రావు, ప్రభాతవార్త*

మండలంలోని మల్లారం గ్రామంలో గల శ్రీ శివ పంచాయతన సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా గోపాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్యాంసుందర్ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం శుక్లపక్షంలో వచ్చే అష్టమినే గోపాష్టమి అంటారని ఈ గోపాష్టమి రోజున శ్రీకృష్ణుడు గోవులను పూజించాడు అని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరూ గోవుకు నవధాన్యాలు కలిపిన బెల్లము మరియు నానబెట్టిన అటుకులు బెల్లము నైవేద్యంగా తినిపించారు. గోవులో సర్వదేవతలు కొలువై ఉంటారని గోవును పూజిస్తే సర్వదేవతలను పూజించిన ఫలితం కలుగుతుందని అంతేకాకుండా గోవులను సంరక్షించడం వల్ల పాడి పంటలు సమృద్ధిగా వర్ధిల్లుతాయని తద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసుల దాడిని ఖండిస్తున్నా

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్**

*గోవిందరావుపేట, ప్రభాతవార్త*

దళిత బంధు రెండవ విడత లబ్ధిదారుల కోసం డిమాండ్ చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసుల దాడిని బీ ఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని గోవిందరావుపేట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నరసింహ నాయక్ మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా హుజురాబాద్ చౌరస్తాలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలీసులు దాడి చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు తీవ్రంగా ఖండించాలని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో బీఆర్ఎస్ కు అండగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలను అమలుపరచడంలో దారుణంగా వైఫల్యం చెందిందని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము అరకొరగా ఉచిత కరెంటు తప్ప మిగతా దేవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. గ్యాస్ సబ్సిడీ నామమాత్రంగానే ఉందని, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం జాడేలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజాభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ప్రజల దృష్టిని మళ్లించేందుకే సర్వే ప్రారంభించిందని అన్నారు. ఈ పనికిరాని సర్వేలతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే ఓటమి తప్పదు అన్న కారణంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు చేసిన ప్రయత్నమే ఈ సర్వే అని అన్నారు. ప్రధానంగా ఏజెన్సీ లో సర్వేల ప్రభావం ఉండదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అదేవిధంగా సన్నధాన్యం ఖరీదు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు మండలంలో ఒకటి రెండు వోట్ల మాత్రమే నామమాత్రపు ఖరీదు చేసిందని ఖరీదు చేసిన ధాన్యాన్ని ఇప్పటివరకు తరలించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. కే ఎన్ ఎం రకాన్ని మాత్రమే ఇప్పటివరకు ఖరీదు చేశారని మిగతా రకాల సన్నధాన్యం పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. హామీలు అమలు అయ్యేవరకు పోరాటం తప్పదని అందరూ కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రుద్రబోయిన మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకుడు అజ్మీర లక్ష్మణ్ నాయక్,రాజు,వస్రం నాయక్, జాస్తి శ్రీనివాసరావు, మూడు రాజు, కుర్రథిరాం దేవా రాథోడ్, మిట్టు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

**ములుగులో భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో**

## 4వ విడత ఉచిత వైద్య శిబిరం

*ములుగు, నవంబర్ 9, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో నాలుగవ విడత లో భాగంగా ఉచిత వైద్య శిబిరం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ మరియు ఫినేక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఈ నెల 17న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య జంపన్న నాయక్ తెలిపారు. షుగర్, బీపీ, మరియు కంటిలో దృష్టి లోపం ఉన్న వారికి అదే రోజు శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్లో ఉచిత ఆపరేషన్ చేయబడునని ఆయన అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. 9676977278 నెంబర్కు ఫోన్ చేసి మీ పేరును నమోదు చేసుకోవాలని, వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, మీరు వాడుతున్న మందులు తీసుకొని రావాలని ఆయన కోరారు. ఉచిత వైద్యం కోసం ఎవరైనా మా పేరు చెప్పి లేదా ట్రస్టు పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వకూడని, ఆపరేషన్ మొత్తం పూర్తిగా ఉచితమని ఆయన తెలిపారు.

## ముమ్మరంగా కుటుంబ సర్వే

*మంగపేట నవంబర్9, ప్రభాతవార్త*



ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా యం. సంపత్ రావు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),సీఈఓ జెడ్పీపీ ములుగు, డీఆర్డీవో ములుగు మంగపేట మండలం మండలంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న పలు గ్రామ పంచాయతీలలో సందర్శన చేసి సర్వే ఫారం నందు ఏనుమరేటర్స్ వివరాములు తీసుకుంటున్న విధానమును పరిశీలన చేసి తగు సూచనలు జారిచేసారు అదేవిధంగా మండల ప్రత్యేక అధికారి తుల రవి మండల ప్రత్యేక అధికారి, మంగపేట మండలం శ్రీయుత బి. భద్రు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మంగపేట మండ్లల , ఎంపీఓ శ్రీ కిశోర్ కుమార్ మంగపేట మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు శ్రీ ఆలేటి సుదర్శన్ పలు గ్రామాల యందు సందర్శన చేసి ఇంటి ఇంటి సర్వే నందు టీచర్స్ గా వున్నా ఏనుమరేటర్స్ సర్వే నందు వివరములను పరిశీలన చేయడం జరిగినది. అదేవిధంగా సర్వే చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. ఈ రోజు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. .ఈ క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట, మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# హనుమాన్ గుడి వద్దనే భారీ విగ్రహం ఏర్పాటు

**హనుమాన్ విగ్రహ ప్రతిష్టకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి**

*ఏటూర్‌నాగారం, నవంబర్ 09, (ప్రభాతవార్త):*

హనుమాన్ గుడి వద్దనే భారీ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్‌లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు నందుగల హనుమాన్ గుడి సమీపంలో భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట చేసేందుకు గ్రామ ప్రజలు, రామ భక్తులు,



ఆంజనేయ సుతులు, అయ్యప్ప, భవానీ మాలాధారణ స్వాములు అభీష్టం మేరకే నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. వైజంక్షన్ నందు హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని గత నాలుగేళ్ల క్రితమే తీసుకున్న నిర్ణయం కొన్ని అనివార్య కారణాల వల్ల ఆలస్యమై నిలిచిపోయింది. త్వరలోనే క్రాస్ రోడ్డు నందు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. కొంత మంది ఆదివాసీ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వై జంక్షన్ నందు కాకుండా, క్రాస్ రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్ట చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివాసీ నాయకులు రెచ్చగొట్టే ప్రకటన చేయరాదని, ఇప్పటి వరకు గిరిజనులు, గిరిజనేతరులు అన్నదమ్ములుగానే వ్యవహరిస్తున్నారని, కొంత మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావాలనే చిచ్చు పెడుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని వారు అన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

*ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త, నవంబర్ 09*



మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్మాణం అవుతున్న హరిహర పుత్రుడు అయ్యప్ప దేవాలయ నిర్మాణమునకు తమ వంతు సహాయంగా రామన్నగూడెం వాస్తవ్యులు అప్పని సమ్మయ్య ముత్తమ్మ దంపతులు సహృదయంతో ముందుకు వచ్చి 24 వేల రూపాయల విలువగల వెండి బంగారు వస్తువులను ఆలయ కమిటీకి శనివారం అందజేసినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ వారికి వారి కుటుంబానికి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేయడమైనది. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం శివాలయం కమిటీ చైర్మన్ ఎగ్గడి కోటయ్య, ఆకుల రోశయ్య, అల్లి శ్రీనివాస్, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆస్తుల భద్రతకు నిఘాపెట్టాలి

**- అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ**

*మణుగూరు, (ప్రభాతవార్త, నవంబర్09 :*

సింగరేణి సంస్థ ఆస్తుల భద్రతకు ప్రత్యేకంగా నిఘాపెట్టాలని, సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సింగరేణి జీఎం(సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియాలోని మెయిన్ చెక్‌పోస్ట్, పీకేసీ, మణుగూరు ఓసీ చెక్‌పోస్టులతో పాటు, ఓసీ క్వారీల వ్యూపాయింట్లను సందర్శించి పరిశీలించారు. ఆయా చెక్‌పోస్టుల్లో రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. సంస్థ ఆస్తులను కాపాడాలని, సెక్యూరిటీ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు జీఎం(సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు. ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, పీకేసీ, మణుగూరు ఓసీల పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(క్వాలిటీ) వెంగలరావు, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, సర్వే ఆఫీసర్ శైలేంద్ర, పర్యావరణ అధికారి జె.శ్రీనివాస్, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, డీవైపీఎం అవినాష్, సంధ్యారాణి, ఓంకార్‌బాబు, బాబుల్‌రాజ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగింత

**ఎస్సై తాజుద్దీన్**

**గంటలో మిస్సింగ్ కేస్ చేదించిన పోలీసులు**

*ఏటూరునాగారం రూరల్, (ప్రభాతవార్త*

తాగిన మైకంలో తల్లిదండ్రులు గొడవ పెట్టుకుంటుండగా మధ్యలో వెళ్లిన ఏడేళ్ల కూతురిని తల్లిదండ్రులు కొట్టడానికి వెళ్లడంతో భయంతో పారిపోయిన పాప దారితప్పిన ఘటన ఏటూరునాగారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వివరాలిలా.. మంగపేట మండలం తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాజెక్టు నగర్ కాలనీకి చెందిన వట్టం సురేష్ (35), వట్టం లక్ష్మి(30) భార్యాభర్తలిద్దరూ కూలి పనులు చేసుకుంటూ జీవనం గడిపేవారు. అయితే గురువారం రోజున కూలీ పనుల నిమిత్తం ఏటూరునాగారం గ్రామ సమీపంలో కూలి పనులకు వచ్చి సాయంత్రం సమయంలో మద్యం మత్తులో భార్యాభర్తలిద్దరూ గొడవపడ్డారు. తల్లితండ్రులు గొడవ పడుతుండడంతో ఆపడానికి కూతురు(7 సంవత్సరాల పాప) వట్టం దేవి మధ్యలోకి వెళ్ళగా తాగిన మైకంలో కోపంతో తల్లిదండ్రులు ఇద్దరు కూతురు వట్టం దేవిని కొట్టడానికి వెళ్లారు. భయానికి గురైన పాప అక్కడి నుండి పారిపోయి గోదావరి కరకట్ట వెంట దిక్కు తోచని స్థితిలో వెళుతుండగా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మల్లేష్ రావు అనే వ్యక్తి చేరదీసి పాపను తన ఇంటి వద్ద ఉంచాడు. మరునాడు పాప తల్లిదండ్రులు ఎంత వెతికినా దొరకకపోవడంతో శుక్రవారం సాయంత్రం పాప తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ రెండు బృందాలుగా కేటాయించి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా పాప తప్పిపోయిన ప్రాంతం నుండి నిఘా నేత్రాల ఫుటేజ్ ల ద్వారా గంట వ్యవధిలోనే పాపను పట్టుకున్నారు. అనంతరం ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి తప్పిపోయిన పాపను తల్లిదండ్రులకు అప్పచెప్పారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు సిఐ, ఎస్సై లకు కృతజ్ఞతలు తెలిపారు.



# కాటాపురం గ్రంథాలయానికి మోక్షం ఎప్పుడో ...!

**ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వందలాది మంది పాఠకులు**

**భవనం నిర్మించి పుస్తకాలు వచ్చినా లైబ్రరీయన్‌ను నియమించలేదు**

**మెరుగైన విజ్ఞానాన్ని కోల్పోతున్న విద్యార్థులు**

**పాలకులు, జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలి**

*తాడ్వాయి, నవంబర్ 9, (ప్రభాతవార్త):*

మండలంలోని కాటాపురంలో నెలకొల్పిన గ్రంథాలయానికి మో క్షం ఎప్పుడోనని పాఠకులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఎళ్ల క్రిందట భవనం నిర్మించి వదిలేశారు. గడిచిన రెండేళ్ల క్రిందట తాత్కాలికంగా గ్రంథాలయ మాజీ చైర్మన్ పుస్తకాలు పంపడం జరిగింది. ఇంతలోనే పాలకులు మారారు. గ్రంథాలయంలో లైబ్రేరియన్ లేక తెరవడం లేదు. ఒక




లైబ్రేరియన్‌ను, ఒక అటెండర్‌ను నియమిస్తే గ్రంథాలయానికి సేవలందిస్తారు. నాలి కన్నయ్య మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా పని చేసిన సమయంలో కాటాపురంలో గ్రంథాలయం కావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో గ్రంథాలయ భవనానికి నిధులు మంజూరు చేశారు. ఆయన కృషి వల్ల భవన నిర్మాణం కూడా పూర్తయింది. ఇంతలో ప్రభుత్వం మారింది. పాఠకులు కూడా వెళ్లి రకరకాల పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పొందుతారు. కాటాపురంతో పాటు చుట్టు ప్రక్కలగల ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు ప్రతి రోజు ఇక్కడికి వస్తుంటారు. ఈ గ్రామాల్లోని యువతీ, యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు నిత్యవసర సరుకుల కోసం వచ్చి వెళ్తుంటారు. గ్రంథాలయాన్ని తెరిచి ఉంచినట్లయితే రకరకాల పుస్తకాలు చదివి మెరుగైన విజ్ఞానాన్ని పొందే అవకాశం ఉంది. లైబ్రేరియన్ లేక పోవడంతో ఆ భవనం మూసివేసి ఉంటుంది. పలు గ్రామాల ప్రజల గ్రంథాలయంపైనే దృష్టి సారించి ఉన్నారు. గ్రంథాలయం తెరవకపోవడం వల్ల ఎంతో మంది ఎంతో మేథాశక్తిని కోల్పోతున్నారు. పట్టణాల్లో చదువుకునే యువకులు, ఉద్యోగులు సెలవుల్లో ఇళ్లకు చేరుకుంటారు. గ్రంథాలయం తెరిచి ఉన్నట్లయితే అ ఒదులోని పుస్తకాలు చదువుకునే వారు. విజ్ఞానం పొందేందుకు ఇలాంటి పఠణాలయం లేక పోవడంతో విలువైన నాలెడ్జ్‌ను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాటాపురం మండలంలోనే పెద్ద గ్రామంగా వెలసింది. ఈ గ్రామానికి గ్రంథాలయం లేక పోవడం ఏమాత్రం సమంజసంగా లేదంటున్నారు. లైబ్రేరియన్‌ను నియమించేందుకు తమ వంతు కృషిగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు దృష్టి సారిస్తే ఈ సమస్య తప్పకుండా పరిష్కారం అవుతుంది.

# గోర్ సమాజ్ గర్వపడేలా వస్త్రాలంకరణ ఉండాలి

బంజారాల దుస్తులకు పూర్వవైభవం తెవాలి

శ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్‌ను గురువుగా పూజిస్తారు

హ్యాండీక్రాఫ్ట్ డ్రెస్ షాపును ప్రారంభించిన మాజీ ఎంపి సీతారాంనాయక్

**మహబూబాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** బంజారులు గోర్ సమాజ్ గర్వపడేలా వస్త్రాలంకరణ ఉండాలని మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన హ్యాండీక్రాఫ్ట్ డ్రెస్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోర్ బంజారులు ఎన్నో సంవత్సరాల నుండి తాము ధరించాల్సిన దుస్తులను ధరించకుండా ఇతర దుస్తులు ధరించడంతో గోర్ సమాజాన్ని, గోర్ వస్త్రాలంకరణ మరుగుణపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోర్ సమాజ్ గర్వపడేలా వాంకిడి, హొస్లి, బలియ, కాళి, టోప్లి, కస్, గగ్రా, బుర్యా, టూక్రి, కాంచిలి, ఘగ్రో తదితర దుస్తులు ఈ దుకాణంలో లభిస్తాయని తెలిపారు. బంజారాల వైవిధ్యభరిత జీవన పోరాట ప్రస్థానాన్ని శ్రద్ధగా పరిశీలిస్తే భారత ఉపఖండానికి ఎంతటి ప్రాచీన చరిత్ర ఉందో బంజారాలకు కూడా అంతే ప్రాచుర్యం కలిగి ఉందన్నారు. ప్రాచీన బంజారాల ప్రకృతి ఆధారిత జీవనంలో బంజారాలుగా గుర్తించబడి, దేశ విదేశాలలో గోర్ బంజారా, గోర్ పరీవార్, గోర్‌భాయి, గోర్ సమాజ్, వ్యారాల్లు గోర్, జిప్సి బంజారా, రోమా బంజారా వంటి పేర్లతో పాటు బంజారుల సంచార జీవనంలో తమ జీవనోపాధికై అనుసరించిన పద్ధతుల ఆధారంగా బంజారా మూల పదానికి ముందు బడి బంజారా, బాజీగర్ బంజారా, కచ్చివాలే బంజారా, కంగ్సియ బంజారా, లంబాడిన్ బంజారా, ఉప కులాల వారు బాట్, డాడి, డప్పియా, దన్కుటే బంజారా అను పేర్లు వచ్చాయన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, సప్తమాతృ కలను హతిరాం బావాజి, శ్రీ సేవాలాల్ మహరాజ్‌ను దేవతలుగా పూజిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు, టిఎస్‌టిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, సేవాలాల్ సేన సంయుక్త కార్యదర్శి లావుడ్య మనోహర్ చౌహన్, మాలోతు సీతారాంనాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మాబాయి, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, దేవి, రవీందర్, సురేష్, శ్రీను, బోడ లక్ష్మణ్‌నాయక్, మురళినాయక్ తదితరులు పాల్గొన్నారు.





# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన సీఈవో



**పర్వతగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని అన్నారం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లాపరిషత్ సీఈవో రామ్‌రెడ్డి, సీపీవో గోవిందరాజన్‌లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఎన్యూమరేటర్లు ప్రతి రోజు 10 నుండి 15 ఇళ్లు సర్వే చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఇంటికి సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే మండల ప్రత్యేకాధికారి నీరజ రావూరు గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామ్‌రెడ్డి, సీపీవో గోవిందరాజన్, మండల ప్రత్యేకాధికారి నీరజ, ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా సమగ్ర సర్వే

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే జనగామ జిల్లాలో సమర్థవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం కలెక్టర్ మున్సిపాలిటీలోని గణేష్‌వాడలోని పాత మీ సేవా కేంద్రం వద్ద, 28వ వార్డులో చిన్నమోరీ వద్ద జరుగుతున్న సర్వే తీరును సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా బ్లాక్‌లోని ఒక ఇంటిలోకి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాల నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రకుటుంబ సర్వే ఫారం నింపేటప్పుడు కోడ్ ప్రశ్నలకు తప్పనిసరిగా సమాధానం రాయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా తెలిపారు. సమగ్ర కుటుంబ వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఇతరులకు తెలియనివ్వమని స్పష్టంచేశారు. సర్వే ఫారంలో ఉన్న ప్రతీ ప్రశ్నను చదివి ప్రభుత్వం సమగ్ర సమాచార సేకరణకై అందించిన బుక్‌ను పరిశీలించి సరైన సమాధానంతో నింపాలన్నారు.

పూర్తిచేసిన ఫారాలను అదే ఇంటి కుటుంబ యజమాని చేతుల మీదుగా కలెక్టర్ అందుకున్నారు. అనంతరం కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ఈనెల 6నుంచి మొదలైన సర్వేలో భాగంగా మొదటి మూడురోజులు హౌస్ లిస్టింగ్ ప్రక్రియ భాగా చేశారని, అదేరీతిలో ఎన్యుమరేటర్‌లు బ్లాక్‌లోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం ప్రకారం ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను సేకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వే తీరును సూపర్‌వైజర్‌లు, స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఫారంలో అడిగిన ప్రశ్నలకు ఎన్యుమరేటర్‌లు సరిగ్గా వివరాలను సేకరిస్తున్నారా లేదా అలాగే ఎన్యుమరేషన్ బ్లాక్‌లో ఉన్న అన్ని ఇండ్లను కవర్ చేస్తున్నారా లేదా అని స్పెషల్ అధికారులు పరిశీలించాలన్నారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డీవో గోపిరాం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**కురవి, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన, సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కురవి మండలకేంద్రంతో పాటు మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం కచ్చితమైన సమాచారం సేకరించాలని విదులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో 4మున్సిపాలిటిల పరిధిలోని 18మండలాల్లో సర్వే కోసం 1884మంది ఎన్యూమరేటర్స్, 186మంది సూపర్‌వైజర్స్, 18మండలాలకు జిల్లాస్థాయి అధికారులను నియమించి పారదర్శకంగా, వేగంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరుచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని మార్పులు, చేర్పుల కోసం పోలింగ్ కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు సిద్దంగా ఉంటారని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బిసి వెల్పేర్ అధికారి నర్సింహస్వామి, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపిడివో వీరబాబు ఉన్నారు.

# కాటాపురం డిపోలో బియ్యం పంపిణీ ఎప్పుడో ....?

రేషన్ బియ్యం కోసం ఎదురు చూస్తున్న పేద ప్రజలు

ప్రతి నెల 4వ తేదీలోనే పంపిణీ చేస్తున్నారు

ఈ సారి మాత్రం ఇప్పటికీ తెరవని జిసిసి డిపో



**తాడ్వాయి, నవంబర్ 9, ప్రభాతవార్త:** మండలంలోని కాటాపురంలో జిసిసి డిపో ఇప్పటికీ తెరవక పోవడం ఏమిటనీ ప్రజలు పై అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెల 4వ తేదీన డిపో తీసి లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేసేవారు. సినియర్ సేల్స్‌మేన్ మోడెం రాజయ్య మంచిగా పని చేస్తూ బియ్యం పంపిణీ చేయడంలో ప్రజల మన్ననలు పొందారు. అతను సెలవుపై వెళ్లడం మూలంగా డిపో ఇంత వరకు తెరవలేదు. పై అధికారులు కూడా బియ్యం పంపిణీ పై దృష్టి పెట్టడం లేదు. ప్రస్తుతం బీరెల్లిలో పని చేస్తున్న మరో సేల్స్‌మెన్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. కానీ అతను గతంలో ఇక్కడ పని చేసినప్పుడు సమయపాలన పాటించ లేదు. ఇష్టం వచ్చినప్పుడు డిపోను తెరిసి బియ్యం పంపిణీ చేసేవారు. దీంతో రేషన్ లబ్దిదారులు ఇబ్బందులు పడేవారు. అనంతరం బీరెల్లికి బదిలీ అయ్యారు. పాత సేల్స్‌మెన్ రాజయ్య సెలవులో ఉన్నందున ఎవరికి ఇంచార్జి బాధ్యతలు ఇవ్వాలనే విషయంపై అధికారులు ఆలోచనలో పడ్డారు. కాటాపురం -2 డిపోకు చెందిన డీలర్‌కు ఇంచార్జి బాధ్యతలు ఇచ్చినట్లయితే సక్రమంగా పని చేస్తారని ప్రజలు అంటున్నారు. అంతే కాకుండా బియ్యం రాగానే రేషన్ ఓల్డర్‌లకు సమాచారం అందించి బియ్యం పంపిణీ పూర్తయ్యే వరకు స్థానికంగానే ఉండేవారు. ఆ డీలర్ పని తనాన్ని చూసి హర్షం వ్యక్తం చేసేవారు. అందువల్ల కాటాపురం డిపో -1 ఇంచార్జి బాధ్యతలు అతనికి ఇస్తే బావుంటుందని అన్ని వర్గాల ప్రజలు అంటున్నారు. జిసిసి పై అధికారులు దృష్టి పెట్టి కాటాపురం డిపోను సందర్శించాలని కోరుతున్నారు. ప్రతి నెల 4వ తేదీన బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. మరొక ఐదు రోజులు గడువు మించిపోవడంతో బియ్యం లేని పేద ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. గ్రామంలో ఎలాంటి ఉపాధి పనులు లేక పోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

# నేషనల్ లీగల్ సర్వీస్‌డే సందర్భంగా సైకిల్‌ర్యాలీ

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ



**జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :** నేషనల్ లీగల్ సర్వీస్‌డే సందర్భంగా శనివారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం జిల్లా కోర్టునుంచి బయలుదేరి రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, చౌరస్తా తిరిగి మరల కోర్టుకు సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మతోపాటు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్‌సివిల్ జడ్జి సి.విక్రమ్, డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, ఏసీపీ కె.పార్థసారథి హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ మాట్లాడుతూ నవంబర్ 9 యొక్క ప్రత్యేకత గురించి వివరించారు. లీగల్ సర్వీస్ అథారిటీ పనులు పేదలకు ఉచితంగా న్యాయవాదిని ఇవ్వడం, లోక్ అదాలత్ నిర్వహించడం, మీడియేషన్ చేయడం, ర్యాగింగ్‌కుగురికాకుండా స్కూల్స్ అండ్‌కాలేజీలలో అవగాహన తీసుకరావడం, ఎస్సీ,ఎస్టీ, మూడు లక్షలకన్నా తక్కువ ఆదాయం ఉన్నవాళ్లకు మహిళలకు ఉచితంగా న్యాయవాదిని ఇవ్వడం ఇవే కాకుండా జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ రూపొందించిన స్కీంలు, విక్టిమ్ కాంపెన్సేషన్, అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్, లేబర్ వర్కర్లు, చైల్డ్ ప్రొటెక్షన్, పేదరిక నిర్మూలన, ట్రైబల్ రైట్స్, మొదలైనవి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్రుషి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర, సైకిల్ అసోసియేషన్ పోచయ్య, న్యాయవాదులు, విద్యార్థులు, డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ స్టాఫ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగా నిర్వహిస్తూ గణకులు అందరి వివరాలు సేకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శనివారం వరంగల్ నగరం కాశిబుగ్గ ప్రాంతములో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గణకుల ద్వారా వివరాల సేకరణ తీరు, ఫారం లలో నమోదు చేసే వివరాలను పరిశీలించి సేకరణ పూర్తయిన వివరాలు గణకులకు అడిగి తెలుసుకుని, ఏమైనా ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని, ఈరోజు నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతున్నదని అన్నారు. ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని గణకులకు ఆదేశించారు. నియమించిన ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.





## ఇంటింటి సర్వే ను క్షేత్ర స్థాయిలో పరిశీలి

**ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో ప్రజల నుంచి అన్ని వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన ఉమ్మడి వరంగల్ జిల్లాల సర్వే ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎం సి పరిధిలోని 19వ డివిజన్ కాశిబుగ్గ శివాలయం ఎదురుగా గల వీధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఆయ నక్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కద్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్ ఐ సోహెల్, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.






## వరి ధాన్యం దళారులకు అమ్మితే బోనస్ వర్తించదు

**స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ చెక్కుల పంపిణీ**



**ఐనవోలు, నవంబర్ 09, ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కాకుండా వరి కళ్ళల్లో దళారులకు అమ్ముకుంటే ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ వర్తించదని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మె ల్యే కడియం శ్రీహరి అన్నారు. శని వారం మండలంలోని గర్మిళ్లపల్లి, వెంకటాపురం గ్రామాల్లో నందనం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక ఇబ్బందులు ఉ న్న ఒకే ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీ ఎం రేవంత్ రెడ్డికే దక్కిందని కొని యాడారు. రుణమాఫీపై ఆయా పా ర్టీలు విమర్శించే ముందు ఆత్మ పరి శీలన చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న దొడ్డు రకం వడ్లను విడి విడిగా కొనుగోలు చేయాలని సొసైటీ నిర్వాహకులను కోరారు. రు. వెంకటాపురం ప్రజలు తనకు అధిక మెజార్టీ ఓట్లు ఇచ్చారని ఇ క్కడ వందకు పైగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అందుకు గ్రామ సభలో అర్హులైన పేదలను గు ర్తించాలని సూచించారు. 1994లో మొట్ట మొదటిగా ఎమ్మెల్యే అయి నప్పటి నుంచి వెంకటపురం గ్రామం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టా లని గుర్తు చేశారు. రాబోయే సం వత్సర నర కాలంలో సైడ్ డ్రైనేజీ, లో తట్టుగా ఏర్పడిన పాఠశాల, రోడ్ల ని ర్మాణ పనులపై తప్పకుండా దృష్టి సారించి పూర్తి చేస్తానని చెప్పారు. రూ. 7 లక్షల కోట్లు అప్పు ఉన్న ప్పటికీ రాష్ట్రంలో ఆదాయం తక్కువ ఖర్చులు ఎక్కువ కావడంతో ఇచ్చి న హామీలలో భాగంగా ఒక్కొక్కటి గా అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పారు. రు ణమాఫీ పట్ల అర్హులై ఉండి సాంకే తిక సమస్యల వల్ల మాఫీ కాని రై తులందరికీ ఈ మాసంలో రెండు లక్షల వరకు ప్రభుత్వం మాఫీ చే యనున్నట్లు పేర్కొన్నారు. టెస్కాబ్ చై ర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లా డుతూ గత ప్రభుత్వం రుణమాఫీ నాలుగు విడుతల వారిగా ఇవ్వడం తో కొంత రైతులకు ఇబ్బందిగా ఇ బ్బందిగా మారిందని, కాంగ్రెస్ ప్రభు త్వంలో ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ కావడంతో రైతులకు న్యాయం జరిగిందని చెప్పారు. నందనం సొసైటీలో 130 మందికి గాను రూ 1కోటి 50 లక్షల రు ణమాఫీ జరిగిందని ఇంకా 60 లక్షల వరకు రావాల్సి ఉందని వివరిం చారు. అనంతరం 11 మంది కల్యా ణ లక్ష్మి లబ్ధిదారులకు రూ. 11, 01276 విలువ గల చెక్కులతో పాటు ఏడుగురు లబ్ధిదారు లకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 2,47 500 ల విలువగల చెక్కులను పం పిణీ చేశారు. కార్యక్రమంలో నం దనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, జఫర్గడ్ ,వర్తన్నపేట సొసైటీ చైర్మన్లు కరుణాకర్, రాజేష్ కన్నా, హనుమకొండ వ్యవసాయ శాఖ ఏడిఏ లక్ష్మీనారాయణ, తాసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, ఏవో సునీల్ కుమార్ రెడ్డి, ఆర్ఐ మ ల్లయ్య, సొసైటీ డైరెక్టర్లు బిర్రు పద్మ కుమార్ సార్, చిరంజీవి, బాబు, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్లు గండి మల్లిక రమేష్ ,గోకే రేణుక శ్రీనివా స్, నాయకులు కార్యకర్తలు తది తరులు ఉన్నారు.




## స్వాతంత్ర సమరయోధురాలు మృతి



**ప్రభాతవార్త ఎల్కతుర్తి :** మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన దేవులపల్లి. కొమరమ్మ 94 స్వాతంత్ర సమరయోధురాలు శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు మృతి చెందిన కొమురమ్మకు కుటుంబ సభ్యులు గ్రామస్థులు వ్యక్తి గత సంతాపం వ్యక్తం చేస్తూ ఆమెకు ఘన నివాళి అందించారు...

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నీ పరామర్శించిన మాజి ఎమ్మెల్యే సతీష్ కుమార్



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండల కేంద్రంలో మాజి ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ. హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎస్సీలకు సంబంధించిన రెండవ విడత దళిత బంధు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ధర్నా కార్య క్రమములో పత్రాలను తీసుకుంటున్న సమయంలో పోలీసులకు ఎస్సీలకు తోపులాటలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురికాగా పరామర్శించడానికి వచ్చిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల. సతీష్ కుమార్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించ్చిచి నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ దళితులకు పెండింగ్లో ఉన్న దళిత బంధును రెండో విడత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దళితులకు దళిత బందు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు అన్నారు...

## ప్రత్యేక ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా వరంగల్ జిల్లావ్యాప్తంగా ఈరోజు (శనివారం), (ఆదివారం) నవంబర్ 10 వ తేదీన ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత, కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు, మార్పులు సవరణకు, వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు. నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ 6, అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం 7, సవరణలకు ఫారం 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్లైన్లో voters. eci.gov.in వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తూ చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## తాళం వేసిన ఇంటిలో చోరి

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** వరంగల్ ఏనుమాముల 100 ft రోడ్డు, శ్రీనివాస కాలనీ నందు 08/11/24 తేదీన ఇంటి యజమానులు MD. యకూబ్ పాషా తండ్రి పేరు యాకూబ్ అలీ. వృత్తి వాటర్ ప్యూరిపై వ్యాపారం చేస్తుంటాడు.. కాగా ఉదయం 9 గంటలకు తన భార్య, పిల్లలతో వెళ్ళి, మరల సాయత్రం 5:30 గంటలకు తిరిగి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగుల గొట్టి బీరువాలోని 5 తులాల బంగారం, వెండి గుర్తుతెలియని దొంగలు దోచుకోని వెళ్ళిపోయారు. ఈ అంశంపై యకుబ్ పాష ఫిర్యాదుపై కేసు నమొదు చేసి క్లాస్ టీం సహాయంతో నేరస్థలాన్ని ఏనుమాముల CI. తి.రాఘువీందర్, P. శ్రీకాంత్, పరిశీలించారు.

# కులగణన సమగ్ర సర్వే పక్కాగా చేపట్టాలి

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పక్కాగా చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రంలోని మోడల్‌కాలనీలో జరుగుతున్న సమగ్ర సర్వేను స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సర్వేతో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగనన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్‌లెట్‌పై ప్రజలకు వివరించారు. కులగనను పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర సర్వేకు ప్రజలందరు సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండులక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ఈ సమగ్ర సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన రాయితీలు, రిజర్వేషన్లు సబ్సిడీలు పొందని కుటుంబాలకు



ఇప్పటికీ అభివృద్ధికి సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందచేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కులగణనతో రాష్ట్రంలో ఉన్న ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, ఓసీలు, మైనార్టీలు ఎంతమంది ఉన్నారనే వివరాలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. వాటి ఆధారంగా జనాభా దామాషా ప్రకారం ఆయా వర్గాలకు రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుందని ఈసందర్భంగా పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కావాలని ఈ సర్వేపై రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. సమాజాన్ని కులాల వారీగా విభజిస్తున్నారనే మాటలు ప్రధాని అనడం హాస్యాస్పదమన్నారు. దేశంలో కుల వ్యవస్థ అంటరానితనం, సామాజిక వెనుకబాటుతనం ఈరజుకు ఉన్నాయని, దేశంలో భిన్న మతాలు విశ్వాసాలు ఉన్నాయయనే విషయాన్ని మరిచి ప్రధాని మాట్లాడుతున్నారని విమర్శించారు. సామాజిక వెనుకబాటుతనం ఉన్నందున డా.బీఆర్.అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించారనే విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే కుల గణన సర్వేపై రాజకీయం చేయవద్దని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీవర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

**-ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మందకుమార్ మాదిగ**

*రఘునాథపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల రఘునాథపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించగా సమావేశానికి ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపోతుల సుధాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మందకుమార్ మాదిగ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరన అమలు చేయడంలో దేశంలోనే తొలిరాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11వేల టీచర్‌పోస్టులు భర్తీచేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టీచర్‌పోస్టుల్లో



80శాతం పైగా మాలలకే చెందాయన్నారు. రేవంత్‌రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్నీ మాలలకు దోచిపెడుతున్నాడని అన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు. ప్రతీ ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణను వర్తింపచేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్స్ తీసుకవస్తామని అసెంబ్లీ ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదని ప్రశ్నించారు. కమిటీలు, కమిషన్లపేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి. అప్పటివరకు ఉద్యోగ నియామకాలన్నీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకోసం డిసెంబరన 21న లక్షలాదిమందితో హైదరాబాద్‌లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. ఈకార్యక్రమాలన్నీ జయప్రదం చేయడానికి నాయకులు కార్యకర్తలు శ్రమించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజలను సంఘటితం చేయడానికి కృషిచేయాలని నూతన కమిటీలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్, వీహెచ్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్, ధర్మరాణ రవి, మచ్చ అబ్బయ్య, సుంచ సురేందర్, తాళ్లపల్లి ఎల్లయ్య, కట్కూరి యాదగిరి, ఐలోని యాదగిరి, గద్దం ఆనంద్, వివిధ గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన క్రూజర్

**- స్వల్పగాయాలతో బయటపడిన కుటుంబ సభ్యులు**

*జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :*




క్రూజర్ డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రత్తగా నడుపుతూ కారును ఢీకొట్టిన సంఘటన శనివారం జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామ వై-జంక్షన్ వద్ద (ఎన్‌హెచ్-163)పై జరిగింది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. హన్మకొండ నుంచి జనగామ వస్తున్న టీఎస్ 16యుఎ 6768నంబరుగ క్రూజర్ వాహనంను డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ హైదరాబాద్ నుంచి హన్మకొండ వెళ్తున్న ఏపీ9 సీఎఫ్ 3900 నంబరుగల కారును జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామ వై-జంక్షన్‌వద్ద 163నంబరుగల జాతీయ రహదారిపై బలంగా ఢీకొట్టింది. ఈసంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు కుటుంబ సభ్యులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వెంటనే వారిని 108ద్వారా జనగామ జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపిన క్రూజర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలిపెట్టి పారిపోయాడు. సంఘటన స్థలానికి ఇద్దరు ఎస్ఐలు, నలుగురు కానిస్టేబుళ్లు చేరుకుని ఘటన స్థలంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న కారును జేసీబీ సహాయంతోపక్కకు నెట్టివేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈసంఘటన పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మృతుడు శ్రీను కుటుంబానికి బీఆర్ఎస్‌పార్టీ అండా

**-మాజీ సీఎం కేసీఆర్ ఆర్థికసాయం**

*పాలకుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం కొండాపురం గ్రామశివారు మేకలతండాలో గిరిజన కుటుంబానికి చెందిన లకావత్ శ్రీను ఇటీవల కుటుంబ కలహాలతో పెట్రోల్ పోసుకుని మృతిచెందాడు. అతడి కుటుంబానికి బీఆర్ఎస్‌పార్టీ తరుపున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో రూ.3లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు ఎర్రవెల్లి పామ్‌హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందచేశారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి అన్నివిధాల పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గిరిజన బిడ్డకు న్యాయం జరగకపోతే త్వరలోనే ఇంటికి వస్తానని కేసీఆర్ తెలిపారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ మృతుడి మరణ వాంగ్మూలం ఇచ్చినా పట్టించుకోని ప్రభుత్వాన్ని నిలదీస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎసన పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, లావుడ్య దేవేందర్‌నాయక్, మాజీ సర్పంచ్ జరుపుల బాలునాయక్, గాంధీనాయక్, పార్టీ ప్రధానకార్యదర్శి మాచర్ల ఎల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







## విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలి

**-సీజేటీ కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయాపాల్‌రెడ్డి**

*జనగామ, నవంబరు 9 ప్రభాతవార్త :*



తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నతస్థానాలను అధిరోహించాలని కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయాపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. జనగామలోని యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రోజున బీటెక్ ప్రథమ, రెండోసంవత్సరం కు చెందిన విద్యార్థులు ప్రెషర్స్ పార్టీని ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయాపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నతస్థానాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పై చదువుల కొనసాగిస్తూ నిరంతరం కష్టపడుతూ సమాజం గర్వించే ఇంజనీర్లుగా తయారు కావాలని, నేర్చుకున్న జ్ఞానాన్ని దేశాభివృద్ధికి వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో బీటెక్ రెండవ సంవత్సరం విద్యార్థులు డ్యాన్స్‌లతో అలరింపచేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీసీఎస్ఓ

*పాలకుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిస్ట్రిక్ సివిల్‌సప్లయ్ ఆఫీసర్ (డీసీఎస్ఓ) సరస్వతి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా రైతుల వద్ద ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పీఏసీఎస్ సెక్రటరీ రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు సహకరించాలి

*బచ్చన్నపేట, నవంబరు 9 ప్రభాతవార్త :*



సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పిన్నింటి బాపురెడ్డి అన్నారు. కుల గణన సర్వే శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా జనగామ నియోజకవర్గంలో కూడా కులగణన సర్వే మొదలైంది. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు చిన్నరామన్ చర్ల గ్రామానికి వచ్చిన ఎన్యుమరేటర్లకు గ్రామ ముఖ్యకార్యకర్తలు అందుబాటులో ఉండి సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మ కర్ణాకర్‌రెడ్డి, కిసాన్‌సెల్‌జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట కోర్టులలో న్యాయమూర్తులను నియమించాలి

**-బార్ అసోసియేషన్ విజ్ఞప్తి**

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

నర్సంపేట కోర్టులలో ప్రస్తుతం రెగ్యులర్ ఆఫీసర్ లేక కక్షిదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి నర్సంపేటలో ప్రస్తుతం ఉన్న మూడు కోర్టులకు రెగ్యులర్ న్యాయమూర్తులను నియమించాలని నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులు గౌరవ జస్టిస్ సృజయ్ పాల్, మౌషమి బట్ట చార్యలకు వినతిపత్రం



అందజేశారు. రెగ్యులర్ ఆఫీసర్లను నియమించడం కోసం కృషి చేస్తామని న్యాయమూర్తులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువేరు కిరణ్ కుమార్, మోటూరి రవి, అంబటి రాజ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి బండి శివ, దాస్యం రంగనాథ స్వామి, పండుగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట మండలం నర్సింగాపురం గ్రామంలో శనివారం సిపిఐ ఎంఎల్ పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను గొర్రె మొగిలి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య వక్తలుగా మోడం మల్లేశం, ఏఐఎఫ్‌టియు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఈర్ల పైడి, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈరెల్లి రామచందర్, తెలంగాణ రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి నర్సంపేట బైరబోయిన ఐలయ్య, కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు. అలాగే అరుణోదయ రుద్రారపు ఎల్లన్న, ప్రసాద్ కళ్లెపు, శివరాత్రి కుమార్, ప్రజా సంఘాల నాయకులు అనిల్ కుమార్, శంకర్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 15వ ఏబిఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ పరిధిలో భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కాళాశాలలో ఏబిఎస్ఎఫ్ 15వ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకొని ఏబిఎస్ఎఫ్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నవంబర్ 9న మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో స్థాపించిన ఏబిఎస్ఎఫ్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ కళాశాల హాస్టల్ ఏర్పాటుకు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేయగా అప్పటి ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ స్పందించి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ కళాశాల వసతులు ఏర్పాటుకు కృషి చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యల పట్ల అనేక ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేసే సంఘం ఏబిఎస్ఎఫ్ అని అన్నారు. కావున విద్యార్థులు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ డివిజన్ నాయకులు ప్రశాంత్, శ్రీకాంత్, ప్రసాద్, రఘు, శ్రీధర్, మురళీ, రమేష్, రవీందర్, కృష్ణ, శ్రీనివాస్, కావ్యశ్రీ, అనిత, భాగ్య శ్రీ, స్వప్న, సరిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరికలు

నల్లబెల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు వల్లే పర్వతాలు మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోట్ల ప్రతాప్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్ రెడ్డి సమక్షంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణాపత్రాప్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు బిజెపి వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ చేస్తున్న అవినీతి, దోపిడి పాలనకు వ్యతిరేకంగా రాబోయే రోజులలో మరింత మంది భారతీయ జనతా పార్టీలోకి చేరడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోమే స్థానిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో అధిక స్థానాల్లో విజయం దిశగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు బచ్చు వెంకటేశ్వర్ రావు, తడుక వినయ్ గౌడ్, జిల్లా నాయకులు ఎరుకొండ కరుణాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో ప్రభుత్వ విధానాలపై నిరసనగలం

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పాదయాత్రతో నిరసనగలం వినిపిస్తామని బిజెపి జిల్లా నాయకులు కంభంపాటి ప్రతాప్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో దామెరుప్పుల శేఖర్ అధ్యక్షతన శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంభంపాటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నేటికి అమలుకావడం లేదన్నారు. ఏడాది కాలంలోనే ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దీనిపై బిజెపి డిసెంబర్ 1 నుండి పాదయాత్ర చేపడుతుందన్నారు. నేరుగా ప్రజలను కలిసి ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తామన్నారు. కుల గణన మూసి ప్రాజెక్టు వంటి వాటితో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కాగా బిజెపి చేపట్టిన సభ్యత్వ నమోదుకు ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ఈ నెల 15 వరకు మండలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. అలాగే కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, బాల్నె జగన్, కూనమల్ల పృథ్వీరాజ్, నంద్యాల రాము, మామిడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఈర్ల వనిత బాదవత్ తిరుపతిలు అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఈ మేరకు వారి కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 28000 రూపాయలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, నాయకులు బోనగిరి సారయ్య, బాదవత్ వీరు, బాదవత్ పెద్ద వీరు నాయక్, భూక్య సురేష్, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, ఇస్లావత్ వీరు నాయక్, ఇస్లావత్ స్వామి, ఈర్ల శ్రీను, ఒంటరి రాజు, రాంచంద్రు, కరెడ్ల శివ, కొమరయ్య సేవియ, గోడిశాల రాజు, ఈర్ల వీరన్న, నాయిని రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకదీపం విశిష్టతపై ప్రభోద సేవా సమితి ప్రచారం

నర్సంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమిలను పురస్కరించుకొని త్రైత సిద్ధాంత, ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక వరంగల్ కమిటి సభ్యులు భగవద్గీత అనుబంధ గ్రంథములపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున దేవాలయాల్లో ధ్వజస్థంబంపైన దీపం వెలిగిస్తారు. ఇలా వెలిగించడం వలన దేవాలయంలో ద్వజస్థంభం నుండి దేవుని రాజ్యం ప్రారంభయి గర్భగుడిలోని భగవంతుని వరకు దైవ రాజ్యమే ఉంటుంది అన్న విషయాన్ని తెలియజేస్తుంది అని వివరించారు. కావున గుడిలోకి ప్రవేశించిన వారు ధ్వజస్థంభ దీపం వద్దకు వచ్చాక ప్రాపంచిక విషయ ధాసలని విడిచి దైవ ధ్యాసలోనే గర్భగుడి వరకు ఉండాలి అని అర్థం. అంతరార్థం అదేవిధంగా శరీరమనే దేవాలయంలో బయటి విషయాలు వీడి అంతర్ముఖులపై శరీరం లోపలికి చూస్తే ఆత్మ ధర్శనం జరుగుతుందని దేవాలయ సహస్యముల గ్రంథంలో గురువు వ్రాసి ఉంచారు అని తెలిపారు. కార్తీక మాసం డిసెంబర్ 1వ తేది వరకు ఉంటుందని అందరు దీపారాధన చేయాలని, యోగ సాధన చేయడానికి గుర్తుగా దీపం వెలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం- ప్రభోద సేవ సమితి ఇందూ జ్ఞాన వేదిక- వరంగల్ కమిటీ అద్యక్షుడు, సభ్యులు ఓంప్రకాష్‌ఆచారి, కిరణ్‌చారి, శంకర్, రావణ్‌చారి, విక్రమ్, నిర్మల, త్రైతశ్రీ అక్షయ, శశిరేఖ, రోహిణి, నిర్మల, విజయలక్ష్మి, సుష్మ, హేమలు పాల్గొన్నారు.

# గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్



## భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*


సింగరేణి వ్యాప్తంగా గైర్హాజర్ కార్మిక కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగులకు రకరకాల సౌకర్యాలు కల్పిస్తుండగా పనిపై అనుభవం లేని వారికి శిక్షణ కూడా ఇప్పించటం జరుగతుందని, కొందరు విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి సహకరిస్తుండగా మరికొంత మంది గైర్హాజర్ అవుతున్నారని అన్నారు. దీంతో సింగరేణి సంస్థ గనులు, డిపార్ట్‌మెంట్‌ల వారిగా గైర్హాజర్ కార్మిక కుటుంబాలకు ఈనెల 5 నుండి కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందని, గైర్హాజర్ కార్మికుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించటానికి, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నచో మెడికల్‌కు రిఫర్ చేయటం జరుగుతుందన్నారు. ఆ తర్వాత కూడా విధులకు గైర్హాజర్ అయితే డిస్మిస్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

**0 నుండి 75 మస్టర్లలోపు 1900 మంది** :సింగరేణి వ్యాప్తంగా 24 భూగర్భ, 18 ఓపెన్‌కాస్టు గనులు, అనుబంధ విభాగాల్లో 41013 మంది పనిచేస్తుండగా వీరిలో ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు 0 నుండి 75 మస్టర్లలోపు సుమారు 1900 మందిని గుర్తించటం జరిగిందన్నారు. గత కొన్ని రోజులుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికి మార్పు రాకపోవటంతో జీఎం కార్యాలయంలో మరో మారు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. మణుగూరులో 597, కొత్తగూడెంలో 121, ఇల్లందులో 32, ఆర్జీ 1లో 175, ఆర్జీ 02లో 108, ఆర్జీ 3లో 126, భూపాలపల్లిలో 262, బెల్లంపల్లిలో 09, మందమర్రిలో 79, శ్రీరాంపూర్‌లో 114, ఎన్టీపీసీలో ఒకరు ఉన్నారని వెల్లడించారు.

**ఏటా 100 మస్టర్లు తప్పనిసరి** :సంస్థలో ఉద్యోగిగా కొనసాగాలంటే వారానికి రెండు, 52 వారాల్లో 100 మస్టర్లు తప్పనిసరిగా పనిచేయాల్సి ఉందన్నారు. అండర్‌గ్రౌండ్‌లో పనిచేసే వారు 190, సర్ఫేస్‌లో 240 మస్టర్లు పూర్తి చేస్తే బోనస్, లాభాలవాటా, ఇతర సదూపాయాలు వర్తిస్తాయని, కొందరు విధులకు సరిగా హాజరు కానందున కౌన్సిలింగ్ నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించిందన్నారు.

**విధులకు రప్పించటమే ధ్యేయం** :భూపాలపల్లి ఏరియాలో గడచిన 9 మాసాల్లో కనీసం 75 మస్టర్లు చేయని కార్మికులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చామని, కానీ కొంత మందిలో మార్పు వచ్చిందని, మరి కొంత మందికి జీఎం కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందని, సంస్థ అన్ని రకాల సదూపాయలు కల్పిస్తున్నందున విధులకు హాజరు కావాలని జీఎం రాజేశ్వర్‌రెడ్డి కోరారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ



## కేటికే 6వ గనిలో గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే6వ గని ఆవరణలో గైర్హాజర్ కార్మికులకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఏడాది అక్టోబర్ నెల వరకు తక్కువ మస్టర్లు చేసిన 30 మందిని కౌన్సిలింగ్‌కు పిలవగా 13 మంది హాజరయ్యారు. హాజరైన కార్మికులకు గైర్హాజర్‌కు గల కారణాలను తెలుసుకొని సలహాలు, సూచనలు ఇచ్చినట్లు అధికార ప్రతినిధి కే మారుతి తెలిపారు. విధులకు హాజరు కానందున జరిగే పరిణామాలను వివరించి ఇకనుండి విధులకు హాజరు కావాలని కేటికే 6వ గని మేనేజర్ నాగరాజు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి శ్రావన్‌కుమార్, పీఓఏ రాంచందర్, యూనియన్ నాయకులు పి శ్రీనివాస్, లక్ష్మినారాయణ పాల్గోన్నారు.

## పాలకుర్తిని చూస్తే అరుణాచలం దర్శించిన అనుభూతి కలిగింది

### -ప్రముఖ రచయిత్రి బండి ఉష

*పాలకుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో పరిసరాలు మహాకవులు నడయాడిన మహిమాన్విత క్షేత్రాలు, తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలె అని ప్రముఖ రచయిత్రి బండి ఉష అన్నారు. స్వయంభు సోమేశ్వరస్వామిని అభిషేకించి గిరిప్రదక్షిణ చేస్తే అరుణాచలం దర్శించిన దివ్య అనుభూతి కలిగిందన్నారు. ప్రముఖ రచయిత్రి బండి ఉష ఖమ్మంకు చెందిన ఉష కుటుంబ సభ్యులతో కలిసి పాలకుర్తి పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. పాలకుర్తి, వల్మిడి, బమ్మెర, గూడూరు గ్రామాలలోని మందిరాలను చారిత్రాత్మక విశేషాలను తిలకించారు. పాల్కురికి సోమనాథుని స్మృతి వనంలో మహాకవి భారీ విగ్రహాన్ని చూసి తన్మయానికి లోనయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ఉష భర్త దండ లక్ష్మణ్‌రావు, తల్లిదండ్రులు లక్ష్మీ, వెంకటనర్సయ్య, దేవస్థాన పూర్వ కార్యనిర్వహణాధికారి దేవులపల్లి సదానందం, సోమనాథ కళాపీఠం అధ్యక్ష, ఉపాధ్యక్షులు డా.రాపోలు సత్యనారాయణ, డా.మార్గం లక్ష్మీనారాయణ, మేరుగు మధుసూదనన, మాటేటి మహేష్‌కుమార్, మోకాటి కుమార్, గూడూరు నిరంజన్, అర్చకులు అనిల్ శివాచార్య, సంతోష్ శివాచార్య, కళ్యాణ సుందరాచార్యులు, సింగ మహేందర్ రాజు పాల్గొన్నారు.

## రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భూ నిర్వాసితుల కమిటీ వినతి

*మల్హార్ రావు, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల నుండి ఖమ్మం పల్లి మానేరు వరకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన బీటీ రోడ్ ను పూర్తిగా ధ్వంసం చేసి సంవత్సరాలు గడుస్తున్న తిరిగి నిర్మించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏ ఎమ్ ఆర్ సంస్థపై చర్యలు తీసుకోవాలని రా ష్ట్రరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసిత హక్కుల సాధన కమిటీ సభ్యులు కోరారు. శనివారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రిని కలిసిన భూ నిర్వాసితులు తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. రోడ్డును పూర్తిగా తొలగించిన ఏ ఎమ్ ఆర్ సంస్థ గ్రామ ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా వినకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. గత 7 ఏండ్లుగా డేంజర్ జోన్ లో నివసిస్తూ ప్రతిరోజు బ్లాస్టింగ్ వలన, మా ఇండ్లు బీటలు వారుతున్నాయని, భయాందోళనలతో కాలం వెల్లదిస్తున్నామని , గత ప్రభుత్వంలో మాకు నిరాశే ఎదురైందని, ఇప్పుడు మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యను పరిష్కరించాలని, పంట భూములను కోల్పోయిన మాకు జీవనోపాధి చూపించడంలో జెన్కో సంస్థ విఫలమైందని వివరించారు, ఎమ్మార్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను , శ్రమ దోపిడీ చేస్తూ తక్కువ వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని, కంపెనీలో పనిచేసే కార్మికులందరికీ జన్కో జీతాలు ఇప్పించాలని మంత్రిని కోరారు. తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితులహక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి ,ప్రధాన కార్యదర్శి తాండ్ర సంతోష్, కమిటీ సభ్యులు ఇందారపు ఎల్లయ్య, మాటూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## సోలార్ ప్లాంట్‌ను పరిశీలించిన పాఠశాల విద్యార్థులు

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి పాఠశాల విద్యార్థులు శనివారం పట్టణంలోని సోలార్ ప్లాంట్‌ను సందర్శించి పరిశీలించారు. పాఠశాలకు చెందిన 9, 10వ తరగతికి చెందిన విద్యార్థులకు 10 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి తదితర వివరాలను ప్లాంట్ ఇంచార్జీ ప్రవీణ్ వివరించారు. సోలార్ ప్లాంట్ సందర్శనకు అనుమతి ఇచ్చిన జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజిఎం కవీంద్రకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 18లోపు పది పరీక్షల ఫీజు చెల్లించాలి

*భూపాలపల్లి, నవంబర్09, ప్రభాతవార్త*



మార్చి 2025లో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 18 తేదీలోపు పరీక్షల ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. రూ. 50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 02 వరకు, రూ. 200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12 నాటికి, రూ. 500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 21 నాటికి సంబందిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించాలని కోరారు. పరీక్షల ఫీజు రూ. 125గా నిర్ణయించటం జరిగిందని, ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజుతో పాటు అదనంగా 60 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ. 24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 20 వేలలోపు ఉన్నట్లయితే తహసీల్దార్ ఇచ్చిన ధృవీకరణ పత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుండి మినహాయింపు ఉంటుందని వివరించారు.

## కుల గణనలో బేడ బుడగజంగాలు జాగ్రత్తగా ఉండాలి

### బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తూర్పాటి రజనీకాంత్

*మల్హార్ రావు, ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న కుల గణన సర్వేలో బేడ బుడగ జంగాలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు తూర్పటి రజనీకాంత్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే చేసే అధికారులు మన ఇంటికి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు కులం అనే కాలంలో ఎస్సీ అని ఉపకులాలు అనే కాలంలో బేడ బుడగ జంగాలని తప్పకుండా రాయించాలని కోరారు. సర్వే చేసే వ్యక్తి ఎస్సీ బేడ బుడగజంగాలు అని రాశారా లేదా అని జాగ్రత్త గా గమనించాలని ఇది మన యొక్క భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు తరతరాల భవిష్యత్తు మారబోయే సువర్ణ అవకాశం అని రజనీకాంత్ అన్నారు.

# ఎమ్మెల్యే మురళీనాయక్‌తోనే మానుకోటకు స్వర్ణయుగం

**-ప్రజల శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యం**

**-కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు**



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,నవంబర్9,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌తోనే మానుకోటకు స్వర్ణయుగం పడుతుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు అన్నారు. మురళినాయక్ ఎమ్మెల్యేగా నామినేషన్ వేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు మొక్కను బహుకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శంతన్‌రామరాజు మాట్లాడుతూ గత పదేళ్ల విధ్వంసపు పాలనకు చరమగీతం పాడుతూ మానుకోట ప్రజలు మురళినాయక్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎమ్మెల్యే ఆహర్నిశలు కృషిచేస్తూ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. పనిలోనూ, పలకరింపులోనూ ఎమ్మెల్యే శ్రీమంతుడని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. మురళినాయక్ ఎదుగుదల, ప్రజాధారణను చూసి ఓర్వలేని కొంతమంది పార్టీ ముసుగులో విషం కక్కుతున్నారన్నారు. వర్గాలు, విభేదాలు అంటూ మీటింగులు పెట్టి పార్టీ శ్రేణులకు తప్పుడు సంకేతాలు పంపొద్దని హితవుపలికారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా వారందరికి ప్రజాసేవతోనే సమాదానం చెబుతున్న గొప్ప నాయకుడు మురళినాయక్ అని ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల అండ ఉన్నన్ని రోజులు మురళినాయక్‌ను ఎవరేం చేయలేరని నాలాంటి కాంగ్రెస్ పార్టీ సైనికులు నిరంతరం పహారా కాస్తుంటారని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను ప్రజాప్రతినిధుగా ఎన్నుకున్న మానుకోట ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్ముకున్న జనం కోసం అనుక్షనం పనిచేస్తూనే ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో మానుకోటకు స్వర్ణయుగం తెస్తానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానుకోట పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణసింగ్, కొండి సాయికిరణ్‌నేత తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## సిపిఎం మానుకోట రూరల్ కార్యదర్శిగా రామ్మూర్తి

*మహబూబాబాద్ రూరల్,నవంబర్9,ప్రభాతవార్త:*



సిపిఐ(ఎం) మహబూబాబాద్ రూరల్ మండల కార్యదర్శిగా దుడ్డెల రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యలాపాలను రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో కృషిచేయాలని మహాసభ నిర్ణయించిందన్నారు. మండల నూతన కమిటీలో సభ్యులుగా కుర్ర మహేష్, జోగ్యనాయక్, చేపూరి గణేష్, వెలిశాల సుధాకర్, నాగేల్లి సురేష్, నర్సింహారావు, బ్రహ్మం, బాలునాయక్‌లు ఉన్నట్లు తెలిపారు. నూతన కమిటీకి సహకరించిన జిల్లా నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత పొదుపుతోనే సాధ్యం

**-ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దెల జాన్**

*మరిపెడ,నవంబర్9,ప్రభాతవార్త:*



ఆర్థిక అక్షరాస్యత సాదించాలంటే పొదుపుతోనే సాధ్యమవుతుందని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దెల జాన్ అన్నారు. శనివారం మరిపెడ మండంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవాసమితి ఆద్వర్యంలో మహిళలకు, రైతులకు పొదుపుసంఘాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు, లింగబేదం లేకుండా మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు తదితర రంగాల్లో ఉన్నవారందరూ పొదుపుచేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలన్నారు. ప్రస్తుత కాలంలో నిరుపేద, మద్యతరగతి కుటుంబాల్లో పొదుపు ఎంతో అవసరం అన్నారు. మండల కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు, అఖిల్, సువార్త, సీతవీరభద్రం, బందు పరుశురాములు, మహేశ్వరి, కుమారస్వామి, గంగాభవాని, వంశీ, రాములు, కృష్ణమూర్తి, రామన్న, సోమక్క, మైసయ్య, వెంకన్న, జంపయ్య, వెంకయ్య, ఎల్లయ్య, పద్మ, ప్రభాకర్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు

**-ఒక్కొ ఇంటి డాటాకు గంట సమయం**

*బయ్యారం,నవంబర్9,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల గణన తెలుసుకొని వారికి ఆర్థిక, సామాజిక వివరాలు తెలుసుకోవాలని భావించినా క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. బయ్యారం మండలంలో 15,141కుటుంబాలకు ఈ నెల 6నుండి 8వరకు కుటుంబ సర్వే చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్‌లు అతికించారు. మండలకేంద్రంలో శనివారం సర్వేకు 106 మంది సిబ్బంది, 10మంది సూపర్‌వైజర్‌లు సర్వే నిర్వహించారు. 76విషయాలపై గణన చేయాల్సి ఉండగా కొంతమంది వారి వివరాలు చెప్పడంలో తడబడుతున్నారు. వారి ఆదాయ వివరాలు చెప్పడానికి కూడా ససేమిరా అంటున్నారు. ఆర్థిక విషయాల్లో తప్పులు చెబుతున్నట్లు సమాచారం. ఎన్యూమరేటర్లు ఒకటి,రెండు ఇండ్లు సర్వే చేసేసరికి అలసిపోతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా సర్వే పూర్తి అయ్యే సరికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సర్వే సిబ్బంది చర్చించుకుంటున్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం

*మహబూబాబాద్ రూరల్,నవంబర్9,ప్రభాతవార్త:*



అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదామని సిపిఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మండలం వి.ఎస్ లక్ష్మిపురంలో బట్టు అంజయ్య స్థూపం వద్ద సీనియర్ నాయకలు కొండ నర్సయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొత్తపల్లి రవి మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 9వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గత ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. దేశంలో పెరిగిపోతున్న పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు, వలసలను నిరోదించాల్సిన బిజెపి ప్రభుత్వం వాటిని గాలికొదిలేసిందన్నారు. వర్గపోరాటాలను చేసి పేదల రాజ్యాన్ని స్థాపించడం కోసం అమరవీరుల స్ఫూర్తితో ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, వెంకటేశ్వర్లు, కొండ నర్సయ్య, వెంకన్న, మురలయ్య, మదు, ధనుంజయ, మంకయ్య, మంగమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## కందికొండ జాతర పనులను పరిశీలించిన కలెక్టర్

*కురవి,నవంబర్9,ప్రభాతవార్త:*



కార్తీకమాసం సందర్భంగా మండంలోని కందికొండలో జరుగు జాతర పనులను శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తుకలు సౌకర్యవంతంగా జాతర నిర్వహించేందుకు పంచాయతీరాజ్, వైద్యఆరోగ్యశాఖ, రెవెన్యూ తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని సూచించారు. రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలని, పార్కింగ్ స్థలం వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నిఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ వెంట కురవి మండల ప్రత్యేక అధికారి నర్సింహస్వామి, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపిడివో వీరబాబు, సంబందిత ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్9,ప్రభాతవార్త:*



పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక రజకసంఘం భవనవీదిలోని అంగన్వాడి సెంటర్‌లో నిర్వహించిన వ్యాదినిరోదక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను శుభ్రంగా ఉంచాలని, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని చక్కగా ఉడికించి పెట్టాలని, ప్రతి రోజు గుడ్డు పెట్టాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పిల్లలకు అలవాటు చేయాలన్నారు. వ్యాదినిరోదక టీకాలు వేసే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని అదేవిధంగా ఇంజక్షన్స్ పోలియో డ్రాప్స్ వేసిన అరగంట సేపు వారిని కూర్చొబెట్టి పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నప్పుడు ఇంటికి పంపించాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్‌ను కూడా శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు ఉమారాణి, అరుణ, ఆశాలు పద్మ, అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,నవంబర్9,ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.50లక్షల చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

నెల్లికుదురు,నవంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో బాగంగా శనివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పరిశీలకులు పరిశీలించారు.ఈ సందర్భంగా పరిశీలకులు మండల ప్రత్యేక అధికారి మరియన్న,ఎంపిడిఓ బాలరాజు మండల కేంద్రంలో మాట్లాడుతూ...ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్యేక ఫారం నమూనాలో అయా కుటుంబాల సామాజిక,ఆర్థిక,విద్య,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ, కుల వివరాలను సేకరిస్తు,నమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ పద్మ,జిపి కారోబార్ నల్లబెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నర్సింహులపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వేలో బాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం జయపురంలో సర్వేను పరిశీలించి ఎన్యుమరేటర్లు చేసున్న సర్వే విధానాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. .ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్యేక ఫారం నమూనాలో అయా కుటుంబాల సామాజిక,ఆ ర్థిక, విద్య, ఉద్యోగ ,ఉపాధి, రాజకీయ,కుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.సర్వే సమయంలో కుటుంబ సభ్యులు మొత్తం ఉండాల్సిన అసవరం లేదని ఎవ్వరైన ఒక్కరు ఉండి సమాచారం ఇస్తే సరిపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి సంజీవ,ఎన్యుమరేటర్ బీముడు,ఎంపిఓ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకం హర్షనీయం

నర్సింహులపేట,నవంబర్ 9, ప్రభాతవార్త



ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకంనకు కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలుపడంతో తెలంగాణ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజేపి రాష్ట్ర నాయకులు అన్నావజ్జల సూర్యప్రకాష్ అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ప్రధాని నరేంద్రమోడీ అద్యక్షతన జరిగిన క్యాబినేట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని,దేశ వ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు రూ.7.50ల రుణం లభించనుందని,దానిలో 75% వరకు బ్యాంక్‌లకు కేంద్రప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ ఇన్సురెన్స్ చెక్కు అందచేత : మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు,నవంబర్9,ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలం జగ్యతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూక్య చంద్రు ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించాడు. బిఆర్ఎస్ పార్టీ తరుపున వచ్చిన 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును శనివారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామం తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చంద్రు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రెడ్యానాయక్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## సొసైటి క్రీడలను విజయవంతం చేయాలి

మరిపెడ,నవంబర్9,ప్రభాతవార్త:

నాల్గొవ జోన్ సొషల్ వెల్ఫేర్ సొసైటి క్రీడలను విజయవంతం చేయాలని సోషల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపల్ స్వరూప తెలిపారు. శనివారం కళాశాలలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 11న నాలుగురోజుల పాటు ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలకు ఆరు జిల్లాల సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఇండోర్, ఔట్‌డోర్, అథ్లెటిక్ అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగలవారు క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అద్యాపక బృందం పాల్గొన్నారు.

## 18న పది పరీక్ష ఫీజు చివరి తేది

మహబూబాబాద్ రూరల్,నవంబర్9,ప్రభాతవార్త:

ఈ నెల 18న పదొవతరగతి పరీక్ష ఫీజు చివరి తేది అని జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు ఈ నెల 19న సైబర్ ట్రెజరీ ద్వారా ఫీజు చెల్లించాలని, 20నుండి 23వరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అంజేయాలని, వారు డిజిఈ హైద్రాబాద్ వారికి ఈ నెల 25 నుండి 27వరకు సమరినంచనున్నట్లు తెలిపారు. 200ఆలస్య రుసుంతో డిసెంబర్ 12వరకు ఫీజు చెల్లించాలన్నారు. ప్రతి పాఠశాలలో ప్రధానోపాద్యాయులు విద్యార్థులందరు ఫీజు కట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ శ్రీరాములు సెల్ నెంబర్ 9849761012ను సంప్రదించాలన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యామిద్దాం

కురవి,నవంబర్9,ప్రభాతవార్త:



అమరవీరుల ఆశయసాధనకై ఉద్యమిద్దామని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మధార్ అన్నారు. శనివారం మండలం బంచరాయతండాలో కామ్రేడ్ హచ్చన్న స్థూపం వద్ద తావు అధ్యక్షతన ఎస్.కె బాబన్న జెండా ఆవిష్కరించారు. కామ్రేడ్ లింగన్న స్థూపం వద్ద వెంకన్న అధ్యక్షతన బానోత్ దేవేందర్ జెండా ఆవిష్కరిచారు. అనంతరం ఎస్.కె మధార్ మాట్లాడుతూ గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో భూమికోసం, భుక్తికోసం దేశ విముక్తి కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, పొట్లం రాంనర్సయ్య, నీలం రామచంద్రయ్య, దొరన్న, మాధవన్న, సురేష్ అన్న, మురళి, ఎల్లన్న, పుల్లన్న, గణేష్, హచ్చన్న, లింగన్న తదితరులు అమరులైయ్యారన్నారు. వారి ఆశయసాధనకై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపన్న, భాస్కర్, కోబాల్, సుక్కి, బోజ్జ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## కులగణ సర్వే త్వరితగతిన పూర్తిచేయాలి

పాలకుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలంలో తెలంగాన ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ఇంటింటి కుటుంబ సర్వే విధులలోనిర్లక్ష్యం చేయకూడదని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ స్వరూప, ఎంపీడీవో ఆవుల రాములు, తహసీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి కె.వెంకటేశ్వరచారి పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## కుటుంబ సర్వే పేరుతో కొత్తతరహా దోపిడి

### -ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### -సిఐ రవికుమార్

బయ్యారం,నవంబర్9,ప్రభాతవార్త:



కుటుంబ సర్వే పేరుతో కొత్తతరహా దోపిడి చేసే అవకాశం సైబర్ నేరగాళ్లకు ఉందని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని గార్ల,బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్రకుటుంబ సర్వే పేరుతో సైబర్ కేటుగాళ్లు సైబర్ దోపిడిలకు పాల్పడుతున్నారన్నారు. సర్వే పేరుతో ఇండ్లలోకి వస్తున్న అపరిచిత వ్యక్తుల బ్యాంకు అకౌంట్, బయోమెట్రిక్, ఫోన్‌నెంబరు, ఓటిపిలు తీసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి వచ్చిందన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

## గీతా సంఘం కరపత్రావిష్కరణ

నర్సింహులపేట,నవంబర్ 9, ప్రభాతవార్త



ఈ నెల 29న జిల్లాలోని సిరోల్ మండలం చింతపల్లి గ్రామ జిఎచ్ గార్డెన్‌లో నిర్వహించే కల్లుగీత కార్మీకసంఘం 67వ వార్షికోత్సవ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించినట్లు మండల సంఘం అద్యక్షులు డొనికెన రామన్న తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గత 10సంవత్సరాలుగా గౌడులకు తగిన గుర్తింపు లబించలేదని,గీతా కార్మీకసంఘం ఎన్నో సవంత్సరాలుగా హక్కులకోసం పోరాటం చేస్తున్నా పట్టించుకోలేదన్నారు.గౌడ సొసైటీలకు చెట్ల పెంపకానికి 5ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు బిసికార్పోరేషన్లో రిజిస్టర్ చేయించుకున్న సొసైటీలకు రూ.30లక్షలు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ఇలా అనేక సమస్యలపై సదస్సులో చర్చించనున్నందున అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సింహులపేట సొసైటీ అద్యక్షులు గాడిపల్లి రవీందర్, పురుషోత్తం, సోమయ్య,యాకయ్య,శ్యాం సుందర్,ప్రభాకర్,వెంకన్న,విజయ్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలు పరిష్కరించాలి

బచ్చన్నపేట, నవంబరు 9 ప్రభాతవార్త :

మండలకేంద్రంలో ఉన్న కట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠవాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల సందర్శించి స్థానికంగా ఉన్న ఇబ్బందులను విద్యార్థులకు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈభాగంగా మండల కార్యదర్శి దండుగుల మురళికృష్ణ మాట్లాడుతూ పాఠశాలో సరైన వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పాఠశాలలో సరైన మరుగుదొడ్లు లేక అమ్మాయిలు అబ్బాయిలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఉండటం లేదని, భోజనం తినలేని విధంగా ఉండటం ద్వారా విద్యార్థులు చాలాఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాల తనిఖీచేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు డిమాండ్‌చేశారు. లేనియెడల విద్యార్థులను ఏకంచేసి ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటలకు బోనస్‌కై నిలదీయండి




కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా వరి రైతులకు ఇస్తామన్న రూ.500ల బోనస్ గురించి నిలదీయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. అమరవీరుల వర్ధంతి సభల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కేసముద్రం, కలవల గ్రామాలలో శనివారం ఆయన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ హామీ ఇంకా సగం కూడా అమలు చేయలేదని, వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. రైతు పండించిన పంటలను అమ్ముకోవడంలో దళారీల బారిన పడకుండా ప్రభుత్వ రంగ సంస్థలచేత వాటిని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న సన్నకారు రైతులకు ఇచ్చే రైతు భరోసా వారిని ప్రోత్సహించే విధంగా కాకుండా నిరుత్సాహపరచే విధంగా ఉందన్నారు. రాష్ట్రంలో పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ కాక రైతులకు కొత్తగా రుణాలు అందక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారన్నారు. ఇదే అదనుగా వారు ఇష్టారాజ్యంగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం రోజుకోమాదిరి మాట్లాడుతూ కాలయాపన చేస్తున్నదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని ప్రోత్సహించే చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాచే విధంగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంజంపల్లి వీరన్న, పైండ్ల యాకయ్య, ఆవుల కట్టయ్య, బొమ్మగాని ఎల్లయ్య, పెరుమల జానకి రాములు, జక్కుల యాకయ్య, రాంప్రసాద్, నందీశ్వర్, సతీష్, మహేందర్, సారయ్య, లింగయ్య, కందాల రంగయ్య పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థికసాయం

కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పోలు వెంకన్న గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా మండలానికి చెందిన టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఆర్థికసాయమందించారు. ఈమేరకు శనివారం వెంకన్న ఇంటికి వెళ్లిన అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను పరామర్శించి తమ వంతు సాయంగా రూ.12400లు అందజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చిలుముల మహేష్‌తో పాటు ప్రతినిధులు పింగిలి సంతోష్, నాగుల్ మీరా, నాగనబోయిన నరసయ్య, సుంకరబోయిన నాగన్న, గణేష్, మహేష్, తాజ్, నాగోల్‌పాషా, అనిల్, చందు, రమేష్ పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మృతి

కేసముద్రం, నవంబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పూజారి మల్లయ్య (70) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి శనివారం మృతుడు మల్లయ్య ఇంటికి వెళ్లి ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు రావుల మురళి, బనిశెట్టి వెంకటేష్, పెద్దగోని రవి, శేఖర్, సట్ల అజయ్ పాల్గొన్నారు.




## ఎటిఎ ఆవిర్భావ దినోత్సవం

గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఎటిఎ) 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం గూడూరులో జరుపుకున్నారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎటిఎ పతాకాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పెనక ప్రభాకర్ ఆవిష్కరించారు. ఆదివాసీ ఉపాధ్యాయుల సమస్యలపై ఎటిఎ ఆధ్వర్యంలో సాధించిన విజయాల గురించి ఈ సందర్భంగా సమీక్షించుకున్నారు. కార్యక్రమంలో ఎటిఎ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టెం వీరస్వామి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ముయ్యబోయిన వెంకన్న, మేడ వెంకన్న, కొట్టెం రవీందర్, రేగ రమేష్, రేగ సాంబయ్య పాల్గొన్నారు.

## అప్పరాజుపల్లిలో విక్రం వర్ధంతి సభ

గూడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త



సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ సభల్లో భాగంగా మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఆ పార్టీ దివంగత నేత పెనక వెంకన్న అలియాస్ విక్రం వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో నిర్వహించిన సంస్మరణ సభలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ భూమి, భుక్తి ఈదేశ విముక్తి కొరకు జరిగిన పోరాటాల్లో ఎందరో ప్రాణ త్యాగాలు చేసారని, అదే తోవన అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన పెనక వెంకన్న అలియాస్ విక్రం ఈ ప్రాంత ప్రజలకు తన పోరాటాల ద్వారా అనేక సేవలందించి ఆదివాసీల గుండెల్లో నాయకుడిగా నిలిచిపోయాడని, ఆదివాసీలు, పేదల కొరకు తన గళాన్ని వినిపించిన వెంకన్న ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల మధ్యన లేకపోవడం తీరని లోటని అన్నారు. పెనక భరత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మండల వెన్న, బండారి ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

## కేంద్ర కమిటీ కార్యదర్శి సాధినని వెంకటేశ్వరరావు

కొత్తగూడ నవంబర్ 9 ప్రభాతవార్త




దేశంలో రాష్ట్రంలో పేద మధ్యతరగతి బడుగు బలహీన ప్రజలు ఆదివాసీ గిరిజన దళిత మైనారిటీ అణగారిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ పోరాటాలే మార్గమని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు.పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభలో గురువారం నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ,గంగారం,గూడూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పాలడుగు కృష్ణస్మారక బహిరంగ సభను ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.బహిరంగ సభకు ముందు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య డప్పుదళం,గొంగడి నృత్యాలతో మండల కేంద్రంలో వీధులగుండా భారీ ప్రదర్శన నిర్వహించి అమరుడు పాలడుగు కృష్ణ స్మారకస్థూపం పై జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య జెండా ఆవిష్కరించి భారత విప్లవ ఉద్యమంలో రక్త తర్పణ చేసి అమరులైన వీరులందరికీ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు,నివాళులు అర్పించారు.తదనంతరం అమరవీరులను స్మరిస్తూ అరుణోదయ కళాకారులు అమరుల స్మృతి గీతాలను ఆలపించారు.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ మతోన్మాద ఫాసిస్టు దాడులు రోజురోజుకు పెరుగుతూ కులం మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ భారతదేశంలో ఉన్న ఖనిజ సంపదనలు,వనరులను,ప్రభుత్వ ఆస్తులను ఆదివాసీ గిరిజన చట్టాలను,కార్మిక హక్కులను తుంగలో తొక్కుతూ రాజ్యాంగానికి భిన్నంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమల్పర్చకుండా జాప్యం చేస్తూ విద్య,ఉద్యోగ,ఉపాధి రంగాలలో నోటిఫికేషన్ ఇవ్వకుండా హైడ్రా పేరుతో ప్రజలను ఆగమాగం చేస్తూ అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగతంగా వాళ్ళ ఆదాయాన్ని పెంచుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు మరమత్తు చేసిన యూత్ అసోసియేషన్

కొత్తగూడ నవంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారిలోని గాదె వాగు వర్షాకాలం కురిసిన భారీ వర్షాలకు వరదల ఉధృతికి వంతెన తోపాటు దాని రోడ్డు ఇరువైపులా ప్రధాన రహదారి మొత్తం పూర్తిగా దెబ్బతిని గుంతలమయం అయింది.ఈ మార్గం గుండా నర్సంపేట నుండి కొత్తగూడ మీదుగా గంగారం ఇల్లందు భద్రాచలం వైపు నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి.రోడ్డు బాగా లేక పోవడంతో ఈమధ్య చాలామంది ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురయ్యారు.గాయాల పాలైన సంఘటనలు ఎన్నోజరుగుతున్నది చూసి కొత్తగూడ యూత్ అసోసియేషన్ సభ్యులు శనివారం తమ అవున్నత్యాన్ని చాటుకుంటూ గాదెవాగు వంతెన ఇరువైపులా రోడ్డును మరమత్తులు చేస్తున్న దృశ్యాలను చూసి ఆ మార్గాన వెళ్లే ప్రయాణికులు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటి ఎన్నిక

గంగారం, నవంబర్ 9, ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ గంగారం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం మండల కేంద్రంలో జరిగింది. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్యమాదిగ పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరగగా నూతన కమిటీలో అధ్యక్ష, కార్యదర్శులుగా మెంతిని సురేష్, జన్ను యాకయ్య, ఉపాధ్యక్షులుగా మిన్నిని వెంకటేష్, పెరిక లాలయ్య, కార్యదర్శులుగా దార ప్రభాకర్, దార జయపల్, కోశాధికారిగా పిరిక ప్రసాద్, అధికార ప్రతినిధిగా దార చిరంజీవి, ఆర్గనైజర్‌గా పేరిక కిరణ్, కమిటీ సభ్యుడిగా పెరిక రామస్వామి, గౌరవ సలహాదారులుగా దారరామస్వామి, మెంటిని యాకయ్య, వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పీరయ్యమాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తీగల ప్రేమ్‌సాగర్, మిడతపల్లి యాకయ్య పాల్గొన్నారు.



# ఎన్యుమరేటర్లపై కలెక్టర్‌లు పర్యవేక్షణ చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క



**మహబూబాబాద్,నవంబర్9,ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం నిర్వహించే కులగణన సర్వేలో ఎన్యుమరేటర్లపై కలెక్టర్ల పర్యవేక్షణ ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ కులగణన సర్వే ప్రక్రియను యావత్తు దేశం తెలంగాణను గమనిస్తుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన, ఇంటింటి సర్వేలో ప్రజలకు అనేక సందేహాలు వస్తాయని వాటిని నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సర్వేపై ప్రజలతో మమేకమైతే సందేహాలు ఎంటో తెలుస్తాయన్నారు. సర్వేప్రక్రియలో ఎన్యుమరేట్లు ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహ రించాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలన్నారు. ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేయడానికి దోహదపడుతాయన్నారు. సర్వేలో ప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఇదేరీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సర్వేలో భాగస్వామ్యం అయిన కలెక్టర్లు, ఎన్యుమరేటర్లు, ప్రణాళిక శాఖ అధికారులను అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సంబందిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మహబూబాబాద్ నుండి అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో, సిపిఓ సుబ్బారావు, జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఈవో రాజేశ్వర్, కలెక్టరేట్ ఏవో పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబాల కుల గణన సర్వే పారదర్శకంగా నమోదు చేయాలి

## కలెక్టర్ డా.సత్యశారద



**సంగెం, నవంబర్ 9, ప్రభాతవార్త**

సమగ్ర కుటుంబ కుల గణన సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద సూచించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబాల జనాభ ప్రతిపాదికన కులగణన సర్వేలో భాగంగా సంగెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి వార్డుల వారిగా ఎన్యుమరేషన్ స్టిక్కర్లు వేశారు. అనంతరం ఈ నెల 9వ తేది నుండి ఆయా గ్రామ పంచాయతీల ఇంచార్జిలు, సెక్రటరీల ఆధ్వర్యంలో వార్డుల వారిగా సమగ్ర కుటుంబాల కుల గణనతో పాటు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ నేపథ్యం ఆస్తి వివరాలు, కుటుంబ ఆదాయం కుటుంబాల ఇంటిలో ఉండబడిన గృహ ఉపకరణాలు పశుసంపద, కుటుంబ యజమాని యొక్క ఆర్థిక స్థితులపై మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ కుల గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద పర్యవేక్షించారు. సర్వేను నిర్వహిస్తున్న ఎన్యూమనేటర్లు, పంచాయతీ కార్యదర్శి మమత, తీగరాజుపల్లి గ్రామ పంచాయతీ ఇంచార్జి డిప్యూటి తహసీల్దార్ వీరు నిర్వహిస్తున్న సర్వేపై కలెక్టర్ కుటుంబ సమాచార సేకరణలో భాగంగా వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రైతులు, వ్యవసాయేతర కూలీలు ఉదయం పనుల్లోకి వెళతారని, సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది సరిగ్గా ఉదయమే 8గంటలకే క్షేత్ర స్థాయిలోకి హాజరై సర్వే నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. సిబ్బందికి మినహాయింపులు ఉండవని తప్పనిసరిగా సర్వేపూర్తి కాలంగా హాజరు కావాలని ఇట్టి హాజరుపై ఏ రోజుకు ఆరోజు నివేదికలు అందివ్వాలని తెలిపారు. సర్వేకు నియమించుకున్న వాలింటర్లు ఎక్కడ తప్పులు దొర్లకుండా ఎన్యుమరేటర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సమగ్ర వివరాలను పూర్తి సమాచారాన్ని పకడ్బంధీగా తప్పులు జరుగకుండా స్వీకరించాలని సరైన విధంగా సూచించిన కాలంలో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కుటుంబ యజమానులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కుటుంబ సర్వేపై ఎలాంటి అపోహలు కానీ, అనుమానాలకు తావు లేదని, రాష్ట్ర ప్రభుత్వం మీకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని అందుకు మీరు సర్వే చేస్తున్న వారికి మీ యొక్క పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో, డీఎల్‌పివో వేదవతి, సంగెం మండల ఎంఆర్వో రాజ్‌కుమార్, ఎంపిడివో రవీందర్, తీగరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, ఎంపిటిసి రంగరాజు నర్సింహస్వామి, తదితర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన కలెక్టర్

## ప్రతీ ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని ప్రతీ ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని, పూర్తిగా అవగాహన చేసుకొని ఫారం నింపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లాలోని లింగాలఘణపురం, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి సమగ్ర కుటుంబ సర్వే, ఓటరు నమోదు కార్యక్రమంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును సందర్శించి పరిశీలించారు. ముందుగా లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్లలో సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. సర్వే ఫారం నింపడంలో సలహాలు, సూచనలు ఇచ్చారు. అదే మండలంలోని కుందారం గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. తేమశాతం వచ్చిన ధాన్యం వెంటనే తరలించాలన్నారు. రిజిష్టర్లలో ధాన్యం తేమశాతం వివరాలు నమోదు చేయాలన్నారు. ప్యాడీ క్లీనర్లతో ధాన్యంను శుభ్రం చేయించాలని, తేమశాతం రాగానే కొనుగోలుచేసి అదేరోజు ధాన్యం కేంద్రం నుంచి తరలించాలన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలోని గూడూరు, గూడూరు ఎస్సీ కాలనీలోను, స్టేషన్‌ఘన్‌పూర్‌మండలం చంద్రుతండా, స్టేషన్‌ఘన్‌పూర్‌లోను పర్యటించి సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. అవగాహనతో చేపడుతున్న వారిని అభినందిస్తూ ఎన్యుమరేటర్స్ అందరూ ఎలాంటి పొరపాట్లు లేకుండా నిదానంగా పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ స్వయంగా దగ్గర ఉండి ప్రతీ ప్రశ్న చదువుతూ ఎన్యుమరేటర్స్‌తో నింపించారు. సూపర్‌వైజర్‌లు ఫారం నింపేటప్పుడు పూర్తి అవగాహన వచ్చేదాక ఎన్యుమరేటర్‌ల వెంట ఉండాలన్నారు. కలెక్టర్ వెంట స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి ఆర్డీవో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుశీల, జనగామ ఆర్డీవో గోపీరాం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, స్టేషన్‌ఘన్‌పూర్ పాలకుర్తి తహసీల్దార్‌లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం

## పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి..

## స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ డా.శబరిష్ ఐపిఎస్

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తి అనిశెట్టి.లక్ష్మీ నారాయణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ములుగు జిల్లాలలో పర్యటనలో భాగంగా ములుగు జిల్లాకు విచ్చేశారు.జాతీయ న్యాయ సేవల దినోత్సవ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనుటకు శనివారం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనిశెట్టి లక్ష్మీ నారాయణ ను గట్టమ్మ దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శభరిష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికినారు.అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ దేవాలయంను సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ములుగు జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐ పి ఎస్ ఆదేశాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్, ఎస్పి శబరిష్ ఐపిఎస్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ తరపున ములుగు డిఎస్పి రవీందర్ సిఐ ములుగు శంకర్ ములుగు ఎస్ ఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి.. జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాను సారంగా శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ అనిశెట్టి.లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ సేవా అధికార సంస్థ గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో బాల్య్య వవాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కార్మికుల చట్టాల గురించి అవగాహనా కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవా అధికారం సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్. వి. పి. సూర్య చంద్రకళ,టి.కన్నయ్య లాల్, సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు , జే. సౌక్య అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి,మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్, జెనరల్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, న్యాయ వాదులు, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ప్రీ రిపబ్లిక్ డే క్యాంపుకు ఎన్ఎస్ఎస్ విద్యార్థి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 9 ప్రభాతవార్త :** ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఎంపికైన విశ్వవిద్యాలయ మహిలా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని నవంబర్ 12వ తేదీనుంచి 21వ తేదీ వరకు మహారాష్ట్ర జాలగంలోని కేబీసీ నార్త్ మహారాష్ట్ర యూనివర్శిటీలో జరుగు జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌కు కేయూ మహిళా ఇంజనీరింగ్‌కాలేజీకి చెందిన టి.అంజలి దేవి అనే విద్యార్థిని ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.బిక్షాలు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, తూర్పాటి వెంకటేశ్, స్వప్న, కళాశాల సూపరింటెండెంట్ వీరునాయక్, పి.వి.వైష్ణవి, మల్లేశం, సంజయ్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

